ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 28TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 201 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 28 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 201 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అబద్దాల ప్రచారంలో ఆరితేరిన బీఆర్ఎస్

హరీష్ రావు తీరుపై మండిపడ్డ మంత్రి అడ్లూరి



## కర్ణాటక పంచాయితీపై రాహుల్ గాంధీ ఫోకస్..

సీనియర్ నేతలతో త్వరలో కీలక సమావేశం

హాజరుకానున్న రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య, డీకే శివకుమార్

అందరి అభిప్రాయాలు తీసుకున్నాకే తుది నిర్ణయమని వెల్లడి




**ఢిల్లీ నవంబర్ 27:**
కాంగ్రెస్‌లో కొనసాగుతున్న అధికార పోరుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దృష్టి సారించారు. అంతర్గత సమస్యలను పరిష్కరించేందుకు సీనియర్ నేతలతో త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు గురువారంమిగతా 2లో...

## ఆధార్ ఉన్నంత మాత్రాన ఓటు హక్కు ఇవ్వాలా?

- చొరబాటుదారులకు ఆధార్ కార్డులు జారీ కావడంపై సుప్రీంకోర్టు ఆందోళన
- పౌరసత్వానికి ఆధార్ కార్డు రుజువు కాదని మరోసారి స్పష్టీకరణ
- ఓటర్ల జాబితా సవరణపై ఈసీకి డిసెంబర్ 1 వరకు గడువు



**ఢిల్లీ నవంబర్ 27:**
దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారికి కూడా ఆధార్ కార్డులు అందుతున్నాయని, అలాంటప్పుడు ఆధార్ కార్డు ఉన్నంత మాత్రాన వారికి ఓటు హక్కు కూడా కల్పించాలా? అని సుప్రీంకోర్టు కీలక ప్రశ్న లేవనెత్తింది. ఆధార్ కార్డు కేవలం సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడానికి మాత్రమేనని, మిగతా 2లో...



## ప్రభుత్వ విద్యార్థులకు ఫుట్ బాల్ మెళుకువలు

కొత్తవలస పాఠశాలను సందర్శించిన సాకర్ లెజెండ్ డేవిడ్ బెక్ హామ్...

యూనిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్ హెూదాలో విద్యార్థులతో గడిపిన ఫుట్‌బాల్ దిగ్గజం

విద్యార్థులతో కలిసి ఆడుతూ ఫుట్‌బాల్ మెళకువలు నేర్పిన బెక్‌హామ్ 2లో.

## బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించాలి

: ఎంపీల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




ప్రధాని సమయమిస్తే సీఎం నాయకత్వంలో ఢిల్లీకి వస్తాం

9వ షెడ్యూల్‌లో చేర్చేలా రాజ్యాంగ సవరణ జరగాలి

పార్లమెంటు సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చకు తేవాలి

రాజకీయాలకతీతంగా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కృషిచేయాలి

**హైదరాబాద్ నవంబర్ 27:**
ప్రధానమంత్రి నరేంద్రమోడీ సమయమిస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఢిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బీసీలకు సంబంధించిన 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. తొమ్మిదో షెడ్యూల్ చేర్చేందుకు రాజ్యాంగ సవరణ జరగాలని చెప్పారు. తెలంగాణకు చెందిన ఎంపీలు పార్లమెంటు మిగతా 2లో...



## ప్రపంచానికే ఆదర్శం మన యువత..

వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది: ప్రధాని మోదీ

- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు



**ఢిల్లీ నవంబర్ 27:**
భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. మిగతా 2లో...

## తెలంగాణ 2015 గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట

తెలంగాణ 'గ్రూప్ 2'పై సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు

ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేసిన సింగిల్ బెంచ్

తాజాగా సీజే ధర్మాసనం ఉత్తర్వులు




2లో.

## లడ్డూ కల్తీ నెయ్యి కేసులో టీటీడీ జీఎం అరెస్ట్

కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్

సుబ్రహ్మణ్యంను అదుపులోకి తీసుకున్న సిట్

సుప్రీం కోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో కొనసాగుతున్న దర్యాప్తు

ఈ కేసులో పదో అరెస్ట్‌గా నమోదైన ఘటన

**తిరుమల నవంబర్ 27:**
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్),మిగతా 2లో...





## హైదరాబాద్‌లా అమరావతి ఎదగాలంటే విస్తరణ తప్పనిసరి

**అమరావతి**
రాజధాని అమరావతిని హైదరాబాద్ స్థాయి మహానగరంగా తీర్చిదిద్దాలంటే కేవలం 29 గ్రామాల పరిధి సరిపోదని, నగరాన్ని మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పరిధిని పెంచకపోతే అమరావతి ఒక సాధారణ మున్సిపాలిటీగానే మిగిలిపోయే ప్రమాదం ఉందని, ఈ బృహత్ ప్రణాళికకు రైతుల పూర్తి సహకారం అవసరమని ఆయన మిగతా 2లో

- హైదరాబాద్‌లా ఎదగాలంటే 29 గ్రామాల పరిధి సరిపోదన్న చంద్రబాబు
- అమరావతి విస్తరణకు రైతుల మద్దతు కోరిన సీఎం
- రైతుల సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పాటు
- క్యాపిటల్ గెయిన్స్ పన్ను మినహాయింపు
- పొడిగింపునకు కేంద్రానికి విజ్ఞప్తి
- అసత్య ప్రచారాలను అడ్డుకుంటామని రైతులకు భరోసా

## గ్లోబల్ సమ్మిట్‌పై సీఎం రేవంత్ సమీక్ష



పాలసీ డాక్యుమెంట్‌పై భేటీలో చర్చ

**హైదరాబాద్, నవంబర్ 27:**
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై రోజూ వరుస సమీక్షలు చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి గురువారం పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రోజుకో అంశంపై చర్చిస్తున్నారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగామిగతా 2లో...

## బతుకమ్మకుంట వ్యవహారం

హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం



# ప్రపంచానికే ఆదర్శం మన యువత..

(మొదటి పేజి తరువాయి)

గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-%×%'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# ఆధార్ ఉన్నంత మాత్రాన ఓటు హక్కు ఇవ్వాలా?

(మొదటి పేజి తరువాయి)

దానిని పౌరసత్వానికి లేదా ఓటు హక్కుకు రుజువుగా పరిగణించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది.

పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను (%ా×=%) సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది. "పొరుగు దేశం నుంచి వచ్చిన ఓ కూలీకి రేషన్ కోసం ఆధార్ కార్డు ఇస్తే, అతడిని ఓటరుగా కూడా చేయాలా?" అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. ఎన్నికల సంఘం కేవలం పోస్టాఫీసు కాదని, ఓటరు దరఖాస్తుతో పాటు సమర్పించిన పత్రాల వాస్తవికతను పరిశీలించే అధికారం దానికి ఉందని స్పష్టం చేసింది.

పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. ఈసీ చేపట్టిన ప్రక్రియ నిరక్షరాస్యులైన సాధారణ ఓటర్లపై రాజ్యాంగ విరుద్ధమైన భారం మోపుతోందని అన్నారు. ఫారాలు నింపడం తెలియని వారిని జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్ పౌరసత్వానికి తిరుగులేని రుజువు కాకపోయినా, నివాసానికి సంబంధించి ప్రాథమిక ఆధారంగా పరిగణించాలని వాదించారు. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సంబంధించిన పిటిషన్లపై డిసెంబర్ 1లోగా సమాధానం దాఖలు చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

# తెలంగాణ 2015 గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట

**తెలంగాణ 'గ్రూప్ 2'పై సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు**

హైదరాబాద్,**నవంబర్ 27:**

తెలంగాణ గ్రూప్ 2 (2015) వివాదంపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు సస్పెండ్ చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) నేతృత్వంలోని ధర్మాసనం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట లభించింది. 2015-16 లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-2 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. దీనిపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. వైట్ నర్, దిద్దుబాటు ఉన్న జవాబు పత్రాలను మూల్యాంకనం చేశారని టీజీపీఎస్సీపై ఆరోపణలు చేశారు. ఈ కేసును విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం.. గ్రూప్ 2 లో ఎంపికైన వారి జాబితాను రద్దు చేసింది. ఈ తీర్పుపై టీజీపీఎస్సీ మరోమారు హైకోర్టును ఆశ్రయించగా.. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం విచారించి తాజాగా సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసింది.

# ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు సుప్రీంలో ఊరట

(మొదటి పేజి తరువాయి)

తదుపరి ఆదేశాలు వెలువడేంత వరకు నిందితులు లొంగిపోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్ధార్థ లూత్రా వాదనలు వినిపిస్తూ, హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో విచారణ వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ కేసులో 400 మంది సాక్షులు ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ప్రాసిక్యూషన్ ఎంతమంది సాక్షులను చూపినా, విచారణ క్రమంలో ఆ జాబితా సగానికి తగ్గిపోవచ్చని అభిప్రాయపడ్డారు. "వారిని కస్టడీలో ఉంచడం ద్వారా ఏ ప్రయోజనం సాధిస్తారు? నిందితుల్లో ఒకరు సీనియర్ ఆఫీసర్. ఒకవేళ వాళు సాక్షులను ప్రభావితం చేస్తారని భావిస్తే, మేము కొన్ని షరతులు విధిస్తాం" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్లపై పది రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈలోగా పిటిషనర్లకు లొంగుబాటు నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొంది. అయితే, ట్రయల్ కోర్టు విధించిన షరతులు యథాతథంగా వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఈ కేసులో హైకోర్టు తీర్పును తాము తప్పుపట్టడం లేదని, కేవలం మధ్యంతర రక్షణ మాత్రమే కల్పిస్తున్నామని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.

# లడ్డూ కల్తీ నెయ్యి కేసులో టీటీడీ జీఎం అరెస్ట్

(మొదటి పేజి తరువాయి)


తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) కె. సుబ్రహ్మణ్యంను గురువారం అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు కాంట్రాక్టర్లు, వ్యాపారులు అరెస్ట్ కాగా, టీటీడీకి చెందిన ఓ ఉన్నతాధికారిని అదుపులోకి తీసుకోవడం ఇదే తొలిసారి. ఈ అరెస్టుతో కేసులో మొత్తం నిందితుల సంఖ్య 10కి చేరింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన సిట్, కల్తీ నెయ్యి సరఫరాలో జీఎం సుబ్రహ్మణ్యం పాత్ర ఉందని గుర్తించింది. కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడటంతో పాటు, నాణ్యత లేని నెయ్యి సరఫరాకు ఆయన సహకరించారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. గతంలో నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను విచారించగా వెల్లడైన వివరాల ఆధారంగా సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

అరెస్టు చేసిన అనంతరం సుబ్రహ్మణ్యంను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను నెల్లూరులోని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు సిట్ అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయన్ను రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది.

భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఆదేశాలతో మొదలైన దర్యాప్తు, సుప్రీం కోర్టు పర్యవేక్షణలో కొనసాగుతోంది.

# గ్లోబల్ సమ్మిట్‌పై సిఎం రేవంత్ సమీక్ష

(మొదటి పేజి తరువాయి)



తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు. కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం

# బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించాలి

సమావేశంలో ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చకు తేవాలని సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఎంపీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఎంపీల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. బీసీల రిజర్వేషన్ అంశంపై పార్లమెంటు సమావేశాల్లో నిర్దేశిత ఫార్మాట్‌లో వాయిదా తీర్మానం లేదంటే ప్రశ్నోత్తరాల్లో చర్చకు తేవాలని కోరారు. ప్రధానమంత్రిని కలిసి అన్ని పార్టీల ఎంపీలూ వినతి పత్రాన్ని ఇవ్వాలని సూచించారు. బీసీల రిజర్వేషన్‌కు సంబంధించి రాష్ట్రంలో ఎపిక్ సర్వే జరిగిందనీ, ఎంపిరికల్ డాటా ఆధారంగా అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా ఆమోదించారని చెప్పారు. ఆ బిల్లు గవర్నర్ నుంచి కేంద్రానికి వెళ్లి అక్కడ పెండింగ్‌లో ఉందని వివరించారు. రాష్ట్ర ప్రయోజనాలకు అనుకూలంగా ఎంపీలందరూ పార్టీలకతీతంగా ఒక బృందంగా ఏర్పడి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేయాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారని అన్నారు. ఎంపీలు అడిగిన సమాచారం నిమిషాల్లో లేదా గంటల్లో అందించేందుకు ఢిల్లీలో ప్రణాళిక ఆధ్వర్యంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామనీ, దీన్ని వినియోగించుకోవాలని సూచించారు. నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, జీఎస్టీ తదితర విషయాలకు సంబంధించి కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాలకు గురించి గతంలో లేఖలు రాశామని గుర్తు చేశారు. అవి ఢిల్లీలోని ప్రత్యేక విభాగంలో ఎంపీలకు అందుబాటులో ఉంటాయనీ, వాటి ఆధారంగా ఎంపీలు కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

**రాష్ట్ర భవిష్యత్ నిర్మాణానికి విజన్ డాక్యుమెంట్**

వచ్చేనెల తొమ్మిదో తేదీ నాటికి ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణానికి సంబంధించి విజన్ డాక్యుమెంట్-2047 ఆవిష్కరించబో తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు. దేశంలో, ప్రపంచంలో ప్రముఖులను దిగ్గజ కంపెనీలను ఆహ్వానిస్తున్నామని వివరించారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యసాధనకు అవసరమైన వనరులు, ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కమిటీలు వేస్తున్నామనీ, కేంద్ర మంత్రులు, ఎంపీలందరినీ ఆహ్వానించాలని భావిస్తున్నామని చెప్పారు. ఆసక్తి ఉన్న ఎంపీలు పేర్లు ఇస్తే కమిటీల సభ్యులుగా నమోదు చేస్తామన్నారు. ప్రముఖ వ్యక్తులు, సంస్థలతో ఎంపీలు ఎవరికైనా పరిచయం ఉంటే వివరాలు ఇస్తే వారిని గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తామని చెప్పారు. కేంద్రానికి సంబంధించిన 12 శాఖల ద్వారా 47 అంశాలను గుర్తించామని అన్నారు. సెమీ కండక్టర్లకు సంబంధించిన అంశం కూడా చర్చించామన్నారు.

**ప్రధానిని సమిష్టిగా కలుద్దాం : ఎంపీ రఘునందన్‌రావు**

రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్‌లు, ఇతర సమస్యలపై ప్రధానమంత్రి మోడీ సమయం తీసుకుని సమిష్టిగా కలుద్దామని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు చెప్పారు. రాష్ట్రానికి కేటాయించిన ఐఏఎస్, ఐపీఎస్ క్యాడర్ కేటాయింపు గురించి పూర్తి సమాచారాన్ని ఇస్తే సంబంధిత మంత్రిని పార్టీలకతీతంగా కలసి లేఖ ఇద్దామని ప్రతిపాదించారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని చెప్పారు. రాష్ట్రానికి అవసరమైన బొగ్గు గనుల విషయంలో అందరం కలిసి ఆ శాఖ మంత్రిని కలుద్దామని ప్రతిపాదించారు. రాష్ట్రంలో ఉపాధి హామీ చట్టంలో పని దినాలు బాగా తగ్గుతున్నాయని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ చెప్పారు. దీంతో పేదలకు ఉపాధి లేకుండా పోవడంతోపాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురామ్‌రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, అనిల్ కుమార్ యాదవ్, బీజేపీ ఎంపీ నగేశ్, సీఎస్ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లా అమరావతి ఎదగాలంటే విస్తరణ తప్పనిసరి: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అభిప్రాయపడ్డారు. రాజధాని కోసం భూములు త్యాగం చేసిన రైతుల పట్ల తనకు ఎనలేని గౌరవం, కృతజ్ఞత ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు.

గురువారం సచివాలయంలోని ఐదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్‌లో ముఖ్యమంత్రి సుమారు 80 మంది రాజధాని రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అమరావతి పర్యటన నేపథ్యంలో, క్యాపిటల్ గెయిన్స్ పన్ను మినహాయింపును మరో రెండేళ్లపాటు పొడిగించేలా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని రైతులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు, రైతుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఇప్పటికే ఒక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర (నారాయణ), ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఇప్పటికే మూడుసార్లు సమావేశమై కీలక అంశాలపై చర్చించినట్లు సీఎం వివరించారు.

ఈ సమావేశంలో భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, అసైన్డ్ భూముల సమస్యలు, ఇతర పెండింగ్ అంశాలపై విస్తృతంగా చర్చించారు. పరిష్కరించగల ప్రతీ సమస్యకు త్వరలోనే ముగింపు పలుకుతామని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని చంద్రబాబు వారికి భరోసా ఇచ్చారు. కొందరు కావాలనే సోషల్ మీడియా ద్వారా అమరావతిపై దుష్ప్రచారం చేస్తున్నారని రైతులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, అలాంటి అసత్య ప్రచారాలను కట్టడి చేసి, రాజధాని నిర్మాణానికి అడ్డంకులను తొలగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమం, రాజధాని ప్రాంత అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని చంద్రబాబు అన్నారు. రైతుల సహకారంతోనే అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశం అనంతరం, రైతులు ప్రభుత్వ స్పందనపై హర్షం వ్యక్తం చేశారు. కాగా, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అమరావతి పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నివాసంలో విందుకు హాజరయ్యారు.

# ప్రభుత్వ విద్యార్థులకు ఫుట్ బాల్ మెళుకువలు

**కొత్తవలస పాఠశాలను సందర్శించిన సాకర్ లెజెండ్ డేవిడ్ బెక్ హామ్...**

**బెక్‌హామ్ పర్యటనపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారా లోకేశ్**

విశాఖపట్నం**నవంబర్ 27:**

అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం, యూనిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్ డేవిడ్ బెక్‌హామ్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. నిన్న విశాఖపట్నం సమీపంలోని కొత్తవలసలో ఉన్న ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన సందర్శించి, అక్కడి విద్యార్థులతో సరదాగా గడిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ వెల్లడిస్తూ, బెక్‌హామ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నిన్న ఏపీలోని కొత్తవలస పాఠశాలకు ఎవరొచ్చారో చెప్పగలరా...? అంటూ లోకేశ్ ఓ ట్వీట్ చేశారు. అనంతరం మరో ట్వీట్ లో డేవిడ్ బెక్ హామ్ వచ్చాడని వెల్లడిస్తూ, ఓ వీడియోను కూడా



పంచుకున్నారు. పాఠశాల పర్యటనలో భాగంగా బెక్‌హామ్ విద్యార్థులతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించాడు. తరగతి గదుల్లో వారితో మాట్లాడటమే కాకుండా, ప్లే గ్రౌండ్ లోకి వెళ్లి వారితో కలిసిపోయాడు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారితో ఆడిపాడాడు. బెక్‌హామ్ ఉత్సాహం, చురుకైన ప్రవర్తన విద్యార్థుల్లో కొత్త స్ఫూర్తిని నింపాయని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా, విద్యార్థులకు బెక్‌హామ్ సరదాగా ఫుట్‌బాల్ మెళకువలు నేర్పించాడు. "బెండ్ ఇట్ లైక్ బెక్‌హామ్" షాట్‌ను ఎలా ఆడాలో చేసి చూపించడంతో విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొట్టారు. పిల్లల కలలు, విద్య పట్ల బెక్‌హామ్ చూపిస్తున్న నిబద్ధత ప్రశంసనీయమని లోకేశ్ అన్నారు. ఈ పర్యటన విద్యార్థులకు జీవితకాలం గుర్తుండిపోయే మధురానుభూతిని ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు.

# కర్ణాటక పంచాయితీపై రాహుల్ గాంధీ ఫోకస్..

(మొదటి పేజి తరువాయి)

ఆయన ప్రకటించారు. అందరితో చర్చించకుండా, ఏకపక్షంగా ఎలాంటి నిర్ణయం తీసుకోబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ కీలక సమావేశానికి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా హాజరవుతారని ఖర్గే తెలిపారు. తాను అందరినీ చర్చలకు పిలుస్తున్నానని, ఆ సమావేశంలో రాహుల్ గాంధీ కూడా పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కూడా ఉంటారని వివరించారు. అందరితో మాట్లాడిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని మీడియాకు తెలిపారు. పార్టీలో హైకమాండ్ పాత్రపై ఖర్గే మాట్లాడుతూ.. హైకమాండ్ అంటే ఒక వ్యక్తి కాదని, అదొక బృందమని పేర్కొన్నారు. హైకమాండ్ బృందం అంతా కలిసి కూర్చుని తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

# బతుకమ్మకుంట వ్యవహారం

**హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం**

**డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం**

హైదరాబాద్,**నవంబర్ 27:** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగనాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేస్తామని హైకోర్టు హెచ్చరించింది. బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘిం చారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి చర్యలు తీసుకో వద్దంటూ ఆయన సూచించింది. అంతేకాకుండా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలంటూ రంగనాథ్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. కానీ కోర్టుకు హైడ్రా కమిషనర్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే ఇప్పటికే ఇక్కడ సుందరీకరణ పనులు సాగాయి. పూర్వవైభవం తీసుకుని వచ్చారు. ఇటీవల సిఎం రేవంత్ తదితరులు కలిసి ప్రారంభించారు.

# మూడు కొత్త జిల్లాలు.. ఐదు రెవెన్యూ డివిజన్లు

. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి పెరిగింది. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించిన అనంతరం సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి కొత్తగా పెద్దహరివనం మండలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక రాష్ట్రంలో ఏర్పాటు కానున్న మూడు జిల్లాలను పరిశీలిస్తే.. రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా పోలవరం జిల్లా ఏర్పాటు కానుంది. రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లో రంపచోడవరం, దేవీపట్నం, వై రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఉండనున్నాయి. ఇక చింతూరు డివిజన్‌లో యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు. ఎర్రగొండుపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లతో కొత్త జిల్లాగా మార్కాపురం ఏర్పాటు కానుంది. ఈ రెవెన్యూ డివిజన్‌లోని యర్రగొండుపాలెం, పుల్లల చెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు తుర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, అలాగే కనిగిరి డివిజన్‌లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు కొత్తజిల్లాలో ఉండనున్నాయి. అలాగే ఇతర జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేయనున్నారు.

## ఆర్యవైశ్య సంఘంనూతనఅధ్యక్షునికి వాసవి కాలనీవాసుల ఘన సన్మానం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 27/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లోఏకగ్రీవంగాఎన్నికైననూతన అధ్య క్షుడు సిద్ధిశ్రీధర్ ను ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని వాసవికాలనీ వాసులు గురువారం ఆ యనను మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపిఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నూతన ఆర్యవైశ్య సంఘం అ ధ్యక్షుడు సిద్ధి శ్రీధర్ మాట్లాడుతూతనపై న మ్మకంఉంచి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎ న్నుకున్న సభ్యులందరికీ పేరుపేరునా కృత జ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో ప్రభా కర్ (హెూండా షోరూం) మాశెట్టి కృష్ణమూర్తి పడిగెలహనుమాన్లు మద్దూరి ప్రవీణ్ కార్తీక్ రాచకొండ హరి సిద్ధిచంద్రప్రకాష్ వెటర్నరీ రాములు భాస్కర్ రెడ్డి కోట సంగమేశ్వర్ శ్రీనివాస్ పెరిక హరికృష్ణ మైదం కృష్ణమూర్తి పూసల బాలరాజ్ తదితరులు ఉన్నారు

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు పాల్వంచ విద్యార్థుల ఎంపిక



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 27/ అక్షరంన్యూస్:

సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు వు పరిధిలోని మైథిలి మైదానంలో ఈ నెల 28 నుండి 30 వరకు జరగబోయే 44వ రా ష్ట్రస్థాయి జూనియర్ ఖోఖో పోటీలకుపి యంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పా ల్వంచకు చెందిన విద్యార్థిని విద్యార్థులు దుర్గ లక్ష్మి పవిత్ర వర్ధిని అస్మిత దినేష్ లు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మొహమ్మద్ అతిఖుల్ల తెలిపారు ఈ సం దర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయ బృందంతో పా టు గ్రామ పెద్దలు విద్యార్థులకు అభినంద నలుతెలిపారురాష్ట్రస్థాయిలోప్రతిభ చాటు కుని జాతీయస్థాయికి ఎంపిక కావాలని వా రు ఆకాంక్షించారు

## విద్యార్థులు చదువుతోపాటు టాలెంట్ టెస్ట్‌ల్లో రాణించాలి

- మండల విద్యాధికారి రాజులు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 27/ అక్షరంన్యూస్:

విద్యార్థులు చదువుతోపా టు నిర్వహించే వివిధ టాలెంట్ టెస్టుల్లో రాణించాలనిమండలవిద్యాధికారి రాజులు అన్నారు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికలఉన్నత పాఠశాలలో ఇంగ్లీ ష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎల్లారె డ్డి మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కు ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించా రు ఈ కార్యక్రమానికి ఆయన హాజరయ్యా రు ఇందులో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోచదువుతున్న విద్యార్థు లతోపాటుమాడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో చదివే 6వ తరగతి నుండి 8వ తరగతి చదివేవిద్యార్థులుకూడా పాల్గొన్నా రు 9 10 తరగతి విద్యార్థులకురాత పరీక్ష లతోపాటుఉపన్యాసపోటీలను నిర్వహిం చారు సీనియర్ విభాగంరాతపరీక్షలో గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని అంశర మెహరీన్ జూ నియర్ విభాగం రాత పరీక్షలో శ్రీనిధి ఉప న్యాసపోటీలు సీనియర్ విభాగంలో అంశి ర మెహరీన్ సంహిత ప్రథమ స్థానం జూని యర్ విభాగంలో వైష్ణవి చైత్ర ద్వితీయ స్థా నంపొందారు విజేతలకు మండల విద్యాధి కారి రాజులుస్థానికబాలికలపాఠశాల ప్రధా నోపాధ్యాయుడు నర్సింలుతో కలిసి ప్రథ మ ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారుఈ కార్యక్ర మంలో ఎల్లారెడ్డి మండల శాఖ బాధ్యులు పర్స వెంకట రమణ ఉపాధ్యాయులు రా మకృష్ణ రమేష్ విట్టల్ మాన్య సృజన్ ప్ర భాకర్ మాధవి వనజ అనిత తదితరులు విద్యార్థులుపాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ వాసవి సేవా కార్యక్రమం

# నిరుపేద విద్యార్థినులకు నూతన వస్త్రాల పంపిణీ





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని వాసవి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు ఎన్టీపీసీ సాయి సేవా సమితి కార్యాలయంలో సేవా కార్యక్రమం ఘనంగా జరిగింది. సాయి సేవా సమితి ప్రధాన కార్యదర్శి బయ్యపు అశోక్ రెడ్డి ముందస్తు కార్యక్రమంగా నిరుపేద విద్యార్థినులకు కర్ణవేద శుభకార్యాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొమురవెల్లి సుధాకర్ గారి బాల్యమిత్రులు, శారద (నివృత్తి గెజిటెడ్ హెడ్‌మాస్టర్), వీర లక్ష్మణ్ (నివృత్తి పాఠశాల సహాయకుడు) తమ తల్లిదండ్రులు స్వర్గీయ వీర లక్ష్మీదేవి %-% రాజమల్లు జ్ఞాపకార్థంగా 20మంది నిరుపేద విద్యార్థినులకు కొత్త వస్త్రాలను బహూకరించారు.



కార్యక్రమంలోనార్ల ప్రసాద్ (ప్రాంతాధ్యక్షుడు, ప్రాంతం%-%9, విభాగం%-2)%కొమురవెల్లి సుధాకర్ (అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని వాసవి)మోదాటి ప్రవీణ్ (సేవాధ్యక్షుడు, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి)దొండపాటి మహేందర్ రెడ్డి (కార్యదర్శి, లయన్స్ క్లబ్ ఆఫ్ జ్యోతినగర్ ప్రగతి)

బయ్యపు అశోక్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి, సాయి సేవా సమితి)బుర్ర నర్సయ్య గౌడ్, వేణు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సేవ అంటే సమాజానికి చేయూత అని, ఇలాంటి కార్యక్రమాలు మరెందరికీ ఆదర్శంగా నిలవాలని ప్రసంగించిన వక్తలు తెలిపారు.

## ఎల్లారెడ్డిఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో 62 మందికి కంటి పరీక్షలు

- ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 27/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం కామారెడ్డి జిల్లా అందత్వ నివారణ సంస్థ బాన్సువాడ కంటి ఆసుపత్రిఆధ్వర్యంలోసంయుక్తంగా ఉచిత మోతిబిందునిర్ధారణ కంటిపరీక్షలను నిర్వ హించారు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా క్టర్ రవీంద్ర మోహన్ తెలిపినవివరాల ప్రకా రం ప్రభుత్వ కంటి వైద్య సహాయ అధికారి బి హరికిషన్ కంప్యూటర్ ద్వారా 62 మం దికి కంటి పరీక్షలను నిర్వహించామనీ వీరి లో ఏడుగురికి మోతిబిందుఉన్నట్లు గుర్తిం చామని అన్నారువారినిఐఓఎల్ కంటి ఆప రేషన్ కొరకు పంపినట్లు ఇద్దరికీ సరోజినీ దే వి కంటి ఆసుపత్రికి పంపిం మిగతా వారికి కంటి లోపాలున్నట్లు గుర్తించామని తెలిపా రు ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఆర్ ఎం ఓ డాక్టర్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు

## పట్టుబడిన పిడిఎస్ బియ్యం ద్వారా ప్రభుత్వానికి 21100 ఆదాయం

- తహసిల్దార్ ప్రేమ్ కుమార్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 27/ అక్షరంన్యూస్:

అక్రమంగాతరలిస్తుండగా ప ట్టుబడిన పిడిఎస్ బియ్యాన్ని ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు గురువారం ఎల్లారెడ్డి తహసిల్దార్ కార్యాలయంలో వేలంపాట ని ర్వహించారు తహసిల్దార్ ప్రేమ్ కుమార్ నా యబ్ తహసిల్దార్ శ్రీనివాస్ గిర్దావర్ శ్రీని వాస్ లపర్యవేక్షణలో జరిగినవేలం పాటలో ముగ్గురు వ్యక్తులు ముందుకు వచ్చి ఒక్కొ క్కరు 5000 రూపాయల చొప్పున ముందు గా డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొ న్నట్లు ఇందులో నీలం సిద్ధిరాములు కిలోబి యానికి17 రూపాయల ధరపలికి13 క్విం టాళ్ల బియ్యాన్ని 21100 రూపాయలకు దక్కించుకున్నారనితెలిపారువేలంపాటనపారదర్శకంగానిర్వహించామనిప ్రార్తినివేదిక నుకలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ కు అందజేస్తామ ని తహసిల్దార్ ప్రేమ్ కుమార్ తెలిపారు



## సాయి సేవ సమితిలో 20 మంది పేద బాలికలకు ఉచిత కర్ణ వేదనం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి సాయి సేవా సమితి పాఠశాలకు చెందిన 20 మంది బాలికలకు సామూహికంగా కర్ణ వేదనం జరిపి నూతన వస్త్రాలను అందజేశారు. గురువారం ఉదయం ఎన్టీపీసీ సాయి సేవ సమితి కి చెందిన బాల కార్మికుల సాయి పాఠశాల లో 20 మంది ఐదు సంవత్సరాల నుండి 11సంవత్సరాల వయసుగల బాలికలకు చెవులు ముక్కులు కుట్టించి (కర్ణ వేదనం) బాలికలకు స్వీట్లు నూతన వస్త్రాలను అందజేసినట్లు సాయి సేవా సమితి అధ్యక్షులు బయ్యపు అశోక్ రెడ్డి కొమురయ్య తెలిపారు. నూతన వస్త్రాలను లయన్స్ క్లబ్ నాయకులు వీర లక్ష్మణ్ ప్రవీణ్ కుమార్ అందజేశారని అన్నారు ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి కమిటీ నాయకులు వేణుగోపాల్ బుర్ర నర్సయ్య సాయి బాల కార్మిక పాఠశాల ఇంచార్జ్ రాంచంద్రం, సుధాకర్ తో పాటు బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## నటుడు కనకం వెంకట్‌కు సన్మానం



హుస్నాబాద్/సిద్దిపేట నవంబర్ 27(అక్షరం న్యూస్)

హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన ప్రముఖ నటుడు కనకం వెంకట్ నటించిన రాజు వెడ్స్ రాంబాయి విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న సందర్భంగా హుస్నాబాద్ వెంకటేశ్వర కళామందిర్ ఆవరణలో హుస్నాబాద్ కళాకారులు ఘనంగా సన్మానించారు.

గురువారం రోజు స్థానిక వెంకటేశ్వర థియేటర్ కు విచ్చేసిన నటుడు వెంకట్ ను కళాకారులు, అభిమానులు అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ముక్కెర సంపత్ కుమార్, తాడూరి సురేష్, గడిపే సంపత్, కొమ్ముల సంపత్, అన్నబోయిన శ్రీనివాస్, కొలుగూరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబర్ 27:

మండలంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు. నామినేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫింకేష్ కుమార్ గురువారం విపులంగా పరిశీలించారు. మొదటగా ఎంపిడీఓ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లు. పోలింగ్ స్టేషన్ల సిద్ధత. సిబ్బంది కేటాయింపు. ఎన్నికల సామగ్రి అందుబాటు, భద్రతా చర్యలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా ఎలాంటి అంతరాయం లేకుండా సాగేందుకు అవసరమైన సూచనలు అధికారులకు అందించారు. తదుపరి ఖిలాషాపూర్ క్లస్టర్ లో జరుగుతున్న నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్, అభ్యర్థుల నామినెషన్ దరఖాస్తుల స్వీకరణ. రికార్డుల నిర్వహణ, వీడియో రికార్డింగ్, పోలీస్ బందోబస్తు. ఎన్నికల నిబంధనల అమలు వంటి అంశాలను తనిఖీ చేశారు. నామినేషన్ ప్రక్రియను సక్రమంగా, చట్టబద్ధంగా. పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈపరిశీలన కార్యక్రమంలో ఎంపిడిఓ, గార్లపాటి శ్రీనివాస్, ఎంపిఓ, వెంకటేశ్వర్లుఎన్నికల విభాగ సిబ్బంది, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత



హుస్నాబాద్/సిద్దిపేట నవంబర్ 27(అక్షరం న్యూస్)

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇందుర్తి గ్రామానికి చెందిన సందీప్ మరియు శ్రావణ్ లు మోయతుమ్మెద వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు పట్టణ కేంద్రంలోని ఆరెపల్లి శివారులో ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందన్నారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై మరియు వాహన యజమానులపై కేసు నమోదు చేశారు. పట్టుబడిన రెండు ట్రాక్టర్లను, నిందితులను కోర్టులో ప్రొడ్యూజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అక్రమంగా ఎవరైనా ఇసుకను తరలిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తొలిరోజు 35సర్పంచ్ నామినేషన్ల దాఖాలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) నవంబర్ 27:

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రఘునాథపల్లి మండలంలో గురువారం నామినేషన్ ప్రక్రియకు ఏడు క్లస్టర్ల వారీగా అధికారులు ఏర్పాట్లు చేయగా తొలి రోజు 35 సర్పంచ్ నామినేషన్లు దాఖాలు కాగా, 8 వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు తెలిపారు.అందులో క్లస్టర్ల వారిగా సర్పంచ్ నామినేషన్ల దాఖాలు ఇలా ఉన్నాయి.అశ్వరావుపల్లి క్లస్టర్ లో– వెల్దినుండి 1,యాపల గడ్డ తండ నుండి 4,కుసుంబాయి తండానుండి 1,ఖిలాషాపూర్ క్లస్టర్ లో మంగలి బండ తండా నుండి 1, మేకల గట్టు క్లస్టర్లో – మేకల గట్టునుండి 3,రామ రాయిని బంగ్లానుండి 3, గిద్ద బండ తండానుండి 1,మాదారం క్లస్టర్ లో – పతే షాపూర్ నుండి 1, ఇబ్రహీంపురంనుండి 3,రఘు నాథ పల్లి క్లస్టర్ లో –రఘునా ధపల్లి నుండి 1, కుర్చపల్లినుండి 3, కోమల్లనుండి 1,గోవర్ధనగిరి నుండి 1, నిడిగొండ క్లస్టర్ లో – బానాజీ పేటనుండి 2, కంచనపల్లి క్లస్టర్ లో కంచనపల్లినుండి 2, శివాజీ నగర్ నుండి 1,గబ్బెట నుండి 2, కోడూరునుండి 2, కన్నయ్యపల్లి నుండి 2నామినే షన్లు దాఖాలు కాగా,8 వార్డు మెంబర్ ల నామినేషన్ లు దాఖాలు అయినట్టు అధికారులు తెలిపారు.

### బూడిద దందా పై నిరుద్యోగుల

# జీవితాలతో చెలగాటమాడుతున్న ఎన్టిపిసి యాజమాన్యం

- **టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్**




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ ఎన్టిపిసి నుంచి విడుదలయ్యే బూడిద టెండర్ల విషయంలో పూర్తి అవినీతి అక్రమాలు జరుగుతున్నాయనిరామగుండం నియోజక వర్గం తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ ఆరోపించారు. .. ఎన్ టి పి సి యాజమాన్యం గత సంవత్సరం ఈ యాక్షన్ ద్వారా బూడిద లోడింగ్ కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. మరి అట్టి నోటిఫికేషన్లు ఈ ప్రాంతంలోని ముఖ్యంగా రామగుండం ప్రాంతంలోని చిన్న చితక దళిత, బీసీ, ఎస్టీ, పేద వర్గాలకు చెందిన సుమారు 45 మంది కాంట్రాక్టర్లు టెండర్ వేసి బూడిద టెండర్ ను దక్కించుకోవడంజరిగింది. అట్టి టెండర్లు ఎవరెవరికైత ఎన్ని క్యూబిక్ మీటర్లు టెండరు తగ్గించుకున్నారో వాళ్లు ఆ బూడిదను వెలికి తీయడానికి వాళ్లకు మిషన్ పర్మిషన్ ఇవ్వాల్సిన అవసరం ఎన్టిపిసి యాజమాన్యంకు ఉన్నదనీ అన్నారు.కానీ ఇక్కడ ఏం జరుగుతుంది అంటే.. ఎన్టిపిసి వాళ్ళు కాంట్రాక్టర్ల వద్ద ఈ ఎండి కట్టించుకొని టెండర్ వచ్చిన వాళ్ళ దగ్గర సిపిజి అమౌంట్ టెన్ పర్సెంట్ కట్టించుకుని వాళ్లకు మిషను ఇవ్వకుండా ఎన్టీపీసీకి సంబంధించి ఎవరైనా పలుకుబడి ఉపయోగించిన వాళ్లకు లేదా.. ఎన్టిపిసి లోని అధికారులకు సంబంధించిన వాళ్లకు మాత్రమే మిషన్ పర్మిషన్ ఇచ్చి యాష్ లోడింగ్ కు అవకాశం కల్పించడం అనేది ఇది ఒక మోసపూరితమైన కుట్ర అని అన్నారు.వాస్తవానికి వస్తే ఎన్టీపీసీ అధికారులే.. బినామిలను పెట్టుకొని బూడిద దందాలను నిర్వహిస్తున్నారా.. అనేది అర్థం కాని విషయం. రామగుండం నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యే మౌనంగా ఉండి. ఎన్ టి పి సి అధికారులకే వత్తాసు పలకడం ఏంటని ఈ ప్రజలు ఆలోచన చేస్తున్నారు. అలాగే..మరి ఎమ్మెల్యేకు సంబంధించిన బినామీలేనా మరి వీళ్ళు అని సందేహం వ్యక్తం అవుతుంది. ఈ శాసన సభ్యుడు గాని ఎన్టిపిసి యాజమాన్యం గాని వాళ్లే బూడిదను లిఫ్ట్ చేయాలని అనుకున్నట్లైతే ఈటెండర్లు పెట్టడం ఎందుకు చిన్నాచితక కాంట్రాక్టర్ల వద్ద డబ్బులను ఎన్టిపిసి యాజమాన్యం కట్టించుకోవడం ఎందుకు. వాళ్ళ జీవితాలతో చెలగాటం ఆడడం ఎందుకు ఇది అర్థం కాని విషయం అన్నారు. దీనికోసం మేము టిఆర్ఎస్ డి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉన్నతాధికారులకు సిబిఐ కి ఇంటలిజెన్స్ వర్గాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నేరుగా కలసి దరఖాస్తులు చేసి బూడిద దందాపై విచారణ చేయాల్సిందిగా మేము బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నాం అని హెచ్చరిస్తున్నాం.ఇకమీదటైనా ఈ అక్రమ బూడిద దందాను నిలిపివేసి స్థానికంగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కు టెండర్ల ను పాడుకొని టెండర్లలో భాగస్వాములై అయ్యే విధంగా ఆ ఎన్టీపీసీ పరివాహక ప్రాంతంలోని నిరుద్యోగులకు అవకాశం కల్పించేలా స్థానిక ఎమ్మెల్యే ఎన్టిపిసి యాజమాన్యం కృషి చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాంలేని పక్షంలో మా తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ తరఫున ఆందోళనలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాంఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప, పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు నీలం బిక్షపతి, ఎస్సీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు శనిగరపు శివకృష్ణ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు

## ఓదెలలో మండల స్థాయి విద్యా ప్రదర్శన భాషా నైపుణ్య పోటీలు



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 27(అక్షరం న్యూస్)

ఎల్టా తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి విద్యా ప్రదర్శన, భాషా నైపుణ్య పోటీలలో పోత్కపల్లి కి చెందిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. ఓదెల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ జ్ఞానా నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారుఈ పోటీలలో పోత్కపల్లి విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు పొందడం గ్రామంలో ఆనంద వాతావరణాన్ని నెలకొల్పింది. సీనియర్ విభాగంలో పోటీ పడ్డ ఎస్. శ్రీచరణ్ అద్భుత ప్రతిభను ప్రదర్శించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం పాఠశాల ప్రతిష్ఠను మరింతగా పెంచింది. అదే విధంగా, జూనియర్ విభాగంలో టి. సాక్షి మొదటి స్థానాన్ని సాధించి అందరి మనసులను దోచుకుంది. జూనియర్ ఉపన్యాస విభాగంలో ఇ. కార్తీక రెండవ స్థానాన్ని పొంది తన ప్రతిభను నిరూపించింది.విద్యార్థుల కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత ఈ విజయాలకు ప్రధాన కారణమని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ, మా పాఠశాల విద్యార్థులు ఇటువంటి పోటీలలో ప్రతిభ చూపించడం ఎంతో ఆనందదాయకం. భవిష్యత్తులో ఇంకా ఉన్నతస్థాయిలో విజయాలు సాధించాలని ఆశిస్తున్నాము అని పేర్కొన్నారు.విజేతలకు మండల విద్యాశాఖాధికారి రమేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఉపాధ్యాయులు, ఎల్టా మండల సమన్వయకర్త శోభారాణి, అలాగే పోత్కపల్లి ఎన్సిసి మార్గదర్శక అధికారి గుగులోతు రవిని నిర్వాహకులు ప్రత్యేకంగా సత్కరించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎన్. టి. పి. సి. “ ఆంగ్లం సబ్జెక్ నైపుణ్యం పెంపొందేందుకు “ ఎల్టా “ చేపడుతున్న కార్యక్రమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్. టి. పి. సి. లో “ ఎల్టా” ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్య%శీ%లో మండల స్థాయిలో 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు “ ఇంగ్లీషు ఒలింపియాడ్ కంప్రెహెంట్షన్ ప్యాసేజెస్, ఉపన్యాస పోటీలు గురువారం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ఎల్టా స్థాపకులు గడ్డం జగదీశ్వర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్లం సబ్జెక్ నైపుణ్య%శీ% పెంపొందేందుకు, పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించేందుకు, ఆంగ్లం నైపుణ్యాలు పెంపొందించే వివిధ రకాల పరీక్షంశాలు ఉపయోగ పడుతాయని, విద్యార్థుల్లో ఆంగ్లం అంటే భయం పోగొట్టడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. మండల విద్యాధికారి జి. మల్లేష్ “ ఎల్టా” వారు చేపట్టిన కార్యక్రమం, సేవలు కొనియాడారు. విద్యార్థులు మాట్లాడిన పుస్తక పఠనం ఉపయోగాలు, విద్యా నేర్చుకోవడంలో టెక్నాలజీ అందిపుచ్చుకొనే విధంగా మాట్లాడిన ఉపన్యాసాలు, జీవిత ఆశయాలు , సోషల్ మీడియా వల్ల అనర్థాలు అ%శీ%శాలపై మాట్లాడిన ఉపన్యాసాలు బాగున్నాయన్నారు. ఈ పోటీలలో మండలం నుండి జిల్లాకు ఎంపికైన యోగేశ్వరీ, ఇబ్రహీం, అక్షర, నవీద్ లను అభినందించారు.జిల్లాకు ఎంపికైన విద్యార్థులకు డి. సి. ఇ. బి. కార్యదర్శి హనుమంతు, ఎం. ఇ. ఓ. లు మల్లేష్, రాజయ్య, కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు జయరాజ్ , ఎల్టా మండల కోఆర్డినేటర్ లక్మన్ పాల్గొన్నారు. ఆంగ్లం ఉపాధ్యాయులు సునీత, సత్యనారాయణ, ఉమామహేశ్, తిరుపతి పాల్గొన్నారు.


# సర్వేంద్రియానం నయనం ప్రధానం

- **నేత్రదానానికి అంగీకారం తెలియజేసిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ గూళ్ళ అంజన్ కుమార్.**



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్టిపిసి జ్యోతి నగర్ లో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుడు గూళ్ళ అంజన్ కుమార్ తన మరణానంతరం వారి నేత్రాలను దానం చేస్తూ సదాశయ ఫౌండేషన్ వారికి అంగీకారక పత్రాన్ని అందజేశారు. సదాషయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి నేత్రదానం చేసిన అంజన్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి జయరాజు మరియు 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు, కేడం శ్రీనివాస్, శ్రీధర్ రావు అనురాధ శ్రీధర్ రమేష్ ఓ శంకరయ్య స్వర్ణలత తదితరులు పాల్గొని అంజన్ కుమార్ ని అభినందించారు. అంజన్ కుమార్ పెద్దపెల్లి జిల్లా జీవశాస్త్ర ఫోరం అధ్యక్షులుగా మరియు పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్ గా అనేక కార్యక్రమాలు పాల్గొంటూ జీవశాస్త్ర ఉపాధ్యాయులకు అవయవ దానం చేయడంలో మన వంతు భాగస్వామ్యాన్ని అందించాలని ఉపాధ్యాయులను కోరారు.




## సామాజిక మాధ్యమాలే రాజకీయ వేదిక

- క్రమంగా జోరందుకుంటున్న ప్రచారం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్ -27(అక్షరం న్యూస్ )

సామాజిక మాధ్యమాల ద్వారా తన వాదనను, భావజాలాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెబుతూ, వాటిని సమర్థంగా ఉపయోగించుకోగలిగిన తొలి ఆయుధం చరవాణి దానిని ప్రస్తుతం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సర్పంచ్ అభ్యర్థులు గా బరిలో ఉండే వారు వినియోగించుకుంటున్నారు. తాము చేసే అభివృద్ధి పనులు. మేనిఫెస్టో తో పాటు తాను చేసిన సామాజిక సేవలు, గతం లో సర్పంచ్ గా ఉండి చేసిన గ్రామ అభివృద్ధి పనులను. వాగ్దానాలు, ఇలా అనేక అంశాలపై పోస్టర్లు అందరికి అర్థమయ్యేలా ఆసక్తికరమైన ఫోటోలను సిద్ధం చేసి వాటిని వాట్సాప్ ద్వారా చేరావేస్తున్నారు.గత ఎన్నికల్లో అంతంత మాత్రంగా ఉన్న సామాజిక మాధ్యమాల ప్రభావం ఇప్పుడు పతాక స్థాయికి చేరింది. ఇందుకు కారణం మారుమూల పల్లెల్లోనూ స్మార్ట్ ఫోన్లు పెరగడమే

### .ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్

నూటికి 95 శాతం మంది చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంది. టచ్ స్క్రీన్ ఫోన్లలోనే కాకుండా బేసిక్ మోడళ్లలోనూ వాట్సాప్, ఫేస్‌బుక్ ఫీచర్లు అందుబాటులోకి వచ్చాక ప్రతి ఒక్కరికీ ఈ అకౌంట్లు సాధారణంగా మారాయి. ఇంగ్లీషు రాని వాళ్లు సైతం వీటిని ఆపరేట్ చేస్తున్నారు. వీటికితోడు ఇంటర్నెట్ వినియోగం పెరగడంతో సామాజిక మాధ్యమాలు వీక్షించే వారి సంఖ్య భారీగా ఉంది. దీనిని బరిలో ఉంటున్నా అని అభ్యర్థులు వినియోగించుకుంటున్నారు. తమ పరిధిలోని ఓటర్ల ఫోన్ నంబర్లు, ఇతర సామాజిక మాధ్యమాల అకౌంట్లను తెలుసుకుని...వారికి తాము చెప్పాలనుకుంటున్న విషయాన్ని చేరవేస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం 46 జీవోతో బీసీలను ముంచాలని చూస్తుంది

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి.



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-27(అక్షరం న్యూస్)

సర్పంచ్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు తగ్గించి కాంగ్రెస్ పార్టీ బీసీలకు నమ్మకద్రోహం చేసిందని, గత బీఆర్ఎస్ పార్టీ 2019 ఎన్నికలలో కంటే ఈ ఎన్నికలలో కాంగ్రెస్ బీసీలను రాజకీయంగా ఊచకోతకోయాలని చూస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ముస్తాబాద్ లో అన్నారు.గురు వారం పాత్రికేయులతో మాట్లాడారు ఈ సందర్భంగా శీలం స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయకుండా ఎలక్షన్లకు పోవడాన్ని బీసీలను మోసం చేయడమేనని అన్నారు.బీసీలకు న్యాయం చేస్తున్నామని పాలాభిషేకాలు చేపించుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయానికి బీసీలను నిండా ముంచాలని చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ఇదే విధంగా మోసపూరితంగా పోతే బీసీలు రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తూ, పెద్దఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు.జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లను కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని, మొన్న బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ "బంద్" కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చినట్టే రాజ్యాంగ సవరణకు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వస్తున్నాని, దీనికి రాజ్యాంగ బద్ధత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ణ%6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్రనికి ఉందని రిజర్వేషన్ల కేసులో 80 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు బీసీల కోటాను గతం కంటే కుదించిన రేవంత్‌రెడ్డి సర్కార్‌పై నయవంచనకు పాల్పడిందని మండిపడ్డారు. రాజ్యాంగంలోని 243-%ణ%-6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం ఉందని,. దీని ప్రకారం జీవో జారీ చేశారని. చట్ట ప్రకారమే జీవో విడుదల చేశారని. ప్రజల చేత ఎన్నుకోబడి శాసనసభలో బీసీ బిల్లు పాసయిందిఅని. న్యాయపరంగా కూడా జీవోకు బలం ఉందిని అన్నారు. మండల్ కమిషన్ కేసు సందర్భంగా 9 మంది జడ్జీల ధర్మాసనం తీర్పు ప్రకారం జనాభా లెక్కలు ఉంటే దానిని అనుగుణంగా రిజర్వేషన్లు పెంచవచ్చు అని తీర్పు చెప్పింది అని గుర్తు చేశారు. ప్రత్యేకంగా డెడికేటెడ్ బీసీ కమిషన్ వేసే జనాభా లెక్కలు తీసి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు కృష్ణమూర్తి కేసులో తీర్పు చెప్పిందని అన్నారు.గతంలో ఉన్న 23% కోటాను కూడా ఇవ్వకుండా కోత పెట్టి బడుగులకు వెన్నుపోటు పొడిచింది. పంచాయతీ స్థానాల్లో కేవలం 17.08 శాతానికి బీసీల ప్రాతినిధ్యాన్ని కుదించిన కాంగ్రెస్.. తన నయవంచన నైజాన్ని చాటుకున్నది.అన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్లను , అదికూడా బీసీ ఉపకులాల వారీగా కల్పించిన అనంతరమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఈర్ల విజయేందర్, కోడె శ్రీనివాస్, మాచర్ల బాలయ్య, చీకోటి మహేష్, ఈర్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల

# నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు... జడ్పీ సీఈఓ నరేందర్

- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై పత్రిక సమావేశం నిర్వహించిన జడ్పీ సీఈఓ నరేందర్, డీపీఓ వీర బుచ్చయ్య



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 27 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జడ్పీ సీఈఓ నరేందర్ తెలిపారు. గురువారం జడ్పీ సీఈఓ నరేందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ నరేందర్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పరిధిలో 263 గ్రామ పంచాయతీ సర్పంచ్, 263 ఉప సర్పంచ్, 2432 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాలు, 896 వార్డులకు , రెండవ విడత డిసెంబర్ 14న 73 గ్రామాలు, 684 వార్డులకు , మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు, 852 వార్డులకు ఎన్నికల జరుగుతాయని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని, కౌంటింగ్ ముగిసిన తర్వాత అదే రోజు వార్డు మెంబర్ల ద్వారా ఉప సర్పంచ్ ఎన్నికలు జరుగుతుందని తెలిపారు.మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న , రెండో విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడో విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు ,తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుందని, తర్వాత జాబితా పై అప్పీల్స్ స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు.నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండో విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడో విడత పంచాయతీలో డిసెంబర్ 9 మధ్యాహ్నం 3 గంటల వరకు సమయం ఉంటుందని, అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. 5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పోటీ చేసే అభ్యర్థులు 2 లక్షల 50 వేల రూపాయలు, వార్డు మెంబర్ 50వేల రూపాయలు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు లక్ష 50 వేల రూపాయలు, వార్డు మెంబర్ 30 వేల రూపాయలు గరిష్టంగా ప్రచార నిమిత్తం ఖర్చు చేసే వీలు ఉందని ఆయన తెలిపారు.జనరల్ కేటగిరి సర్పంచ్ అభ్యర్థి రెండు వేల రూపాయలు వార్డు మెంబర్ అభ్యర్థి 500 రూపాయలు, బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వ్ స్థానాలలో సర్పంచ్ అభ్యర్థి వెయ్యి రూపాయలు, వార్డ్ మెంబర్ అభ్యర్థి 250 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 3 ఎస్టి (మహిళలు1 ,జనరల్ 2) ,54 ఎస్సీ (మహిళలు 24 ,జనరల్ 30) , 69 బీసి (మహిళలు30 , జనరల్ 39 ,134 ఓపెన్ క్యాటగిరి (మహిళలు65 , జనరల్ 69 రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 4లక్షల 4 వేల 181 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని, 274 పోలింగ్ లొకేషన్ లలో 2432 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 85 రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు కలిపి 3804 సిబ్బందిని నియమించామని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1099 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, పాత్రికేయులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని జడ్పీ సీఈఓ కోరారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్ -27(అక్షరం న్యూస్)

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు, అందరు కలిసికట్టుగా పనిచేయాలని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి అన్నారు స్థానిక ఎన్నికలు పురస్కరించుకొని స్థానిక ఏఎంఆర్ గార్డెన్ లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరంగా వివరించాలని తెలియజేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే గ్రామాల్లో మరింత అభివృద్ధి కి సాధ్యపడుతుంది అనే అంశాన్ని ప్రజలకు జరుగుతున్న అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్లి ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు.అధిష్ఠానం చెప్పినట్టు ఐకమత్యం పాటిస్తూ,సమన్వయ లోపం లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.ప్రతి గ్రామం ప్రతి వార్డులో కాంగ్రెస్ నాయకులు అహర్నిశలు కృషి చేయాలన్నారు.పార్టీ అభివృద్ధి కోసం అవసరమైతే,గ్రామాల్లో విస్తృత పర్యటనలు చేసి,కార్యకర్తలతో కలిసి పని%ం%చేస్తామని హామీ ఇచ్చారు.కేకే మహేందర్ రెడ్డి అభివృద్ధి పరంగా తొంభై శాతం శ్రమ పెట్టి,మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ లో కాపులపల్లి యువకుల చేరిక



పెద్దపల్లి టౌన్ నవంబర్ 27 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం లోని కాపులపల్లి గ్రామానికి చెందిన ఇతర పార్టీల యువనాయకులు సంపత్ ప్రవీణ్ రవి గురువారం మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి నివాసంలో భారత్ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలుకుతూ దాసరి మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి నాయకుడు కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని ప్రజలకు సేవ చేయడానికి గ్రామం అభివృద్ధి దిశగా నడిపించడానికి బిఆర్ఎస్ పార్టీని సరైన వేదికని పేర్కొన్నారు.

## సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీలకు తీవ్ర అన్యాయం

- టీఆర్‌పీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్



పెద్దపల్లి టౌన్ నవంబర్ 26 అక్షరం న్యూస్

సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 17 శాతం బీసీ రిజర్వేషన్లు బీసీలను మోసం చేయడమేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన, బీసీలకు కేటాయించిన కేవలం 17 శాతం రిజర్వేషన్ అనేది వారిని మోసం చేయడమేనని ఆరోపించారు. రాష్ట్రంలోని మొత్తం 12,375 గ్రామాలలో కేవలం 2,176 గ్రామాలు మాత్రమే బీసీలకు కేటాయించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెడ్డి కుల అహంకారాన్న ప్రదర్శించారని, ఇంత దారుణమైన తీర్పునిచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని, తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని బీసీ ఎమ్మెల్యేలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేసి, బీసీలకు మద్దతుగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు, లేకపోతే వారు బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా బీసీ నేతను ప్రకటించినప్పుడు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అడ్డు చెప్పడాన్ని ఆయన కుల రాజకీయాలకు పరాకాష్టగా అభివర్ణించారు. బీసీలు ఏకమై ఈ రెడ్డి ప్రభుత్వాన్ని కూలదోసి, బీసీ రాజ్యాధికారాన్ని స్థాపించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలలో బీసీలు ఏకమై, రెడ్డీలను ఓడిస్తారని హెచ్చరించారు. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసే బీసీ అభ్యర్థులందరికీ టీఆర్‌పీ అండగా ఉంటుందని ఉదయ్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు గుండవేనా స్వామి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు అడ్లూరి గంగారాం, ఉమ్మల్ల రాజేందర్, బొప్పు జాషువ, నంపూలి శివదాస్, బెజంకి రమేష్, పోలుదాసరి రాజయ్య, నర్ల శ్రీనివాస్, కంపల్లి మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## భారత ఆల్‌రౌండర్ దీప్తి శర్మకు రికార్డు ధర.. లారాకు 1.10 కోట్లు..!




మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ మెగా వేలం ఆసక్తికరంగా సాగుతోంది. ఇటీవలే వరల్డ్ కప్‌లో అదర గొట్టిన దీప్తి శర్మ రూ.3.20 కోట్లు పలికింది. మ్యాచ్ విన్నర్ అయిన దీప్తిని ఆర్టీఎం ద్వారా యూపీ వారియర్స్ సొంతం చేసుకుంది. ప్రపంచకప్‌లో రెండు శతకాలతో రెచ్చిపోయిన లారా వొల్వార్డ్ ను రూ.1.20 కోట్లు ఢిల్లీ క్యాపిటల్స్ పట్టేసింది. అయితే.. ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీకి మాత్రం వేలంలో చుక్కెదురైంది. ఇప్పటివరకూ వేలంలో ఏ ఫ్రాంచైజీ ఎవరిని కొనుగోలు చేసిందో చూద్దాం. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ వేలంలో స్టార్ ఆటగాళ్లపై కాసుల వర్షం కురుస్తోంది. గురువారం మధ్యాహ్నం 3:00 గంటల తర్వాత ఢిల్లీలో మెగా వేలం మొదలైంది. ఆక్షనీర్ మల్లికా సాగర్ నిర్వహిస్తున్న ఈ వేలంలో న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డెవినె రూ.2కోట్లు పలికింది. ఆల్‌రౌండర్ అయిన డెవినె కోసం ఢిల్లీ, యూపి వారియర్స్ పోటీపడ్డాయి. చివరకు ఢిల్లీ భారీ ధరతో కివీస్ స్టార్‌ను కొన్నది. అనంతరం.. యూపీ వారియర్స్ ఫ్రాంచైజీ ఆర్టీఎమ్ ద్వారా దీప్తి శర్మను రూ.3.20కోట్లకు దక్కించుకుంది. ప్రపంచకప్‌లో రెండు శతకాలతో మెరిసిన దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వొల్వార్డ్ కూడా కోటి కొల్లగొట్టింది. టాపార్డర్ బ్యాటర్ అయిన లారాను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.1.10 కోట్లకు హస్తగతం చేసుకుంది. మెగా వేలంలో భారత పేసర్ రేణుకా సింగ్ రూ.60 లక్షలకు గుజరాత్ జెయింట్స్ గూటికి చేరింది. సెమీఫైనల్లో టీమిండియాపై సెంచరీ బాదిన ఆస్ట్రేలియా అమ్మాయి ఫొబె లిచ్‌ఫీల్డ్ రూ. 1.20 కోట్లు పలికింది. అయితే.. అలీసా హీలీ, తంజిమ్ బ్రిట్స్ వంటి స్టార్ ప్లేయర్లను ఎవరూ కొనేందుకు ఆసక్తి చూపించలేదు. గత సీజన్‌లో ఢిల్లీని నడిపించిన మేగ్ లానింగ్‌ను రూ.1.9కోట్లకు యూపీ వారియర్స్ సొంతం చేసుకుంది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సోఫీ ఎకిల్‌స్టోన్‌ను రూ.80 లక్షలకు యూపీ తీసుకుంది. న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ అమేలియా కేర్‌ను ముంబై ఇండియన్స్ రూ.3కోట్లకు తీసుకుంది.

## జగజ్జేతలపై నోట్ల వర్షం.. కోటి కొల్లగొట్టిన తెలుగమ్మాయి..!



మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ మెగా వేలంలో ప్రతిభావంతులపై కోట్లు కుమ్మరిస్తున్నాయి ఫ్రాంచైజీలు. ముఖ్యగా ఈమధ్యే ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో అదరగొట్టిన క్రికెటర్లు హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నారు. టీమిండియా విజ యంలో కీలకపాత్ర పోషించిన స్పిన్నర్ శ్రీ చరణి కోటి కొల్లగొట్టింది. మ్యాచ్ విన్నర్ అయిన తెలుగమ్మాయిని రూ. 1.30 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది. వన్డే ప్రపంచ కప్‌లో 14 వికెట్లతో రాణించిన శ్రీ చరణి కోసం ఫ్రాంచై జీలు పోటీపడ్డాయి. మిడిల్ ఓవర్లలో వికెట్లు తీసి.. మ్యాచ్ ను మలుపుతిప్పగల ఈ స్పిన్ సంచలనాన్ని మళ్లీ ఢిల్లీ క్యాపిటల్స్ గూటికి చేరింది. గత సీజన్‌లో రూ.55 లక్షలకే ఈ స్పిన్నర్‌ను తీసుకున్న ఢిల్లీ ఈసారి మెగా వేలంలో రూ.1.30 కోట్లు చెల్లించేందుకు సిద్ధమైంది. వరల్డ్ కప్‌లో భారత జట్టు విజయాల్లో కీలకమైన పేసర్ క్రాంతి గౌడ్ సైతం కోటిన్నర పలికింది. పవర్ ప్లేలో చెలరేగిపోయే ఈ స్పీడ్‌స్టర్‌ను యూపీ వారియర్స్ ఆర్టీఎం ద్వారా రూ.50 లక్షలకు తీసుకుంది. నిరుడు ఢిల్లీకి ఆడిన రాధా యాదవ్‌ను ఈసారి మాజీ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు దక్కించుకుంది. వేలంలో ఈ ఆల్‌రౌండర్‌ను రూ.65 లక్షలకు సొంతం చేసుకుంది ఆర్సీబీ.

### శోభనకు 1.10కోట్లు

డబ్ల్యూపీఎల్ మూడో సీజన్లో ఆర్సీబీకి ఆడిన ఆశా శోభన వేలంలో భారీ ధర పలికింది. వికెట్ తీశాక శ్రీలంక దిగ్గజం హసరంగ స్టయిల్లో సెలబ్రేట్ చేసుకునే ఈ స్పిన్నర్‌ను యూపీ రూ.1.10కోట్లకు కొన్నది. ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్ కూడా వేలంలో కోటికి ముందర ఆగిపోయింది. లైన్ అండ్ లెంగ్త్‌తో బ్యాటర్లను ఇరుకున పెట్టే ఈ పేస్ గన్‌ను ఆర్సీబీ రూ.90 లక్షలకు దక్కించుకుంది.

## అశ్విని దత్ సమర్పణలో ఘట్టమనేని వారసుడి ఎంట్రీ.. 'శ్రీనివాస మంగాపురం' ప్రీ-లుక్ పోస్టర్ రిలీజ్

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, దివంగత రమేష్ బాబు తనయుడు, సూపర్ స్టార్ మహేష్ బాబు అన్న కొడుకు అయిన జయ కృష్ణ ఘట్టమనేని ఎంట్రీకి రంగం సిద్ధమైంది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ హీరో డెబ్యూ చిత్రానికి సంబంధించిన టైటిల్‌ను, ప్రీ-లుక్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ సినిమాకు 'శ్రీనివాస మంగాపురం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు.'%=ఀ 100ః%, 'మంగళవారం' వంటి కల్ట్ హిట్‌లను అందించిన విజనరీ డైరెక్టర్ అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు. లెజెండరీ నిర్మాత అశ్విని దత్ (వైజయంతీ మూవీస్) ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. సూపర్ స్టార్ కృష్ణతో 'అగ్ని పర్వతం', మహేష్ బాబును 'రాజకు మారుడు'తో పరిచయం చేసిన అశ్విని దత్, ఇప్పుడు మూడో తరం స్టార్ జయ కృష్ణను పరిచయం చేయడం విశేషం. 'చందమామ కథలు' బ్యానర్‌పై పి. కిరణ్ ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా నుంచి విడుదలైన ప్రీ-లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. పోస్టర్‌లో హీరో, హీరోయిన్ల చేతులు పెనవేసుకుని ఉండటం చూడొచ్చు. హీరో గాయపడిన చేయి పట్టుకున్న నాటు గన్ను, దాన్ని గట్టిగా పట్టుకున్న హీరోయిన్ చేయి బంధాన్ని చూపిస్తున్నాయి. ఇది రొమాన్స్ మరియు హై-స్టేక్స్ యాక్షన్ కలబోసిన కథ అని సూచిస్తోంది. అలాగే పవిత్ర తిరుమల దేవాల యం, శేషాచలం కొండలు కనిపించడం సినిమాకు ఆధ్యాత్మిక మరియు లోతైన నేపథ్యాన్ని జోడించాయి. "రెండు జీవితాలు - ఒకే ప్రయాణం. రెండు చేతులు - ఒకే వాగ్దానం. రెండు హృదయాలు - ఒకే గమ్యం" అనే క్యాప్షన్ ప్రీ-లుక్‌కు మరింత బలాన్ని ఇచ్చింది. బాలీవుడ్ నటి రాషా థడానీ ఈ చిత్రంతో టాలీవుడ్‌కు పరిచయం అవుతోంది.

# చేసింది ఒక్క సినిమానే..

- కానీ కోట్లకు పడగలెత్తిన నటి గాయత్రి జోషి..!



సినీ ఇండస్ట్రీ రంగుల ప్రపంచమని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక్కడ ఓవర్‌నైట్ స్టార్‌డమ్ సంపాదించి కోట్లు గడించినవాళ్లున్నారు.. ఒకసారి సిల్వర్ స్క్రీన్‌పై కనిపించి కనుమరుగైపోయిన వాళ్లున్నారు. వరుసగా సినిమాల్లో నటిస్తున్నా ఆర్థికంగా నిలదొక్కులేని వాళ్లు కూడా ఉన్నారు. కానీ ఒక సినిమాలో మాత్రమే నటించి కోట్లకు అధిపతులైనవాళ్లు చాలా అరుదుగా ఉంటారు. అలాంటి వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది నటి గాయత్రి జోషి. ఈ భామ నటించింది ఒకే ఒక్క సినిమాలో.. అది కూడా బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ నటించిన స్వదేశ్. ఇదే గాయత్రి జోషికి మొదటి, చివరి సినిమా. ఈ మూవీ తర్వాత మళ్లెప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై కనిపించలేదు. అయితే ఈ బ్యూటీ నటించింది ఒక్క సినిమాలోనే కానీ ఆస్తుల విలువ మాత్రం రూ.60 వేల కోట్లు. అవును మీరు చదివింది నిజమే. ఇంతకీ గాయత్రి జోషి ఆస్తుల విలువ ఇంతగా ఉండటానికి కారణమేమై ఉంటుందనుకుంటున్నారా..? దీపం ఉన్నప్పుడే ఇళ్లు చక్కదిద్దుకోవాలి అన్న విషయాన్ని తూచ తప్పకుండా ఫాలో అయింది గాయత్రి జోషి. స్వదేశ్ మూవీ టైంలోనే వ్యాపారవేత్త వికాస్ ఒబెరాయ్ నటి గాయత్రి జోషితో పరిచయం ఏర్పడింది. హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో పైలట్‌గా ట్రెనింగ్ తీసుకున్న వికాస్ తర్వాత తన తండ్రి వ్యాపార సామ్రాజ్యంలోకి అడుగుపెట్టాడు. గాయత్రి కూడా వికాస్‌కు దగ్గరైంది. ఈ క్రమంలో ఇద్దరూ 2005లో వివాహ బంధంతో ఒక్కటయ్యారు. పెళ్లి తర్వాత గాయత్రి జోషి వికాస్‌కు చెందిన రియల్ ఎస్టేట్ బిజినెస్ ఆపరేషన్స్‌లో జాయిన్ అయింది. అలా గాయత్రి జోషి 20 ఏండ్ల ప్రయాణంలో భర్తతో కలిసి సుమారు రూ. 60 వేల కోట్లకు ఎదిగింది. కెరీర్‌లో ఒక్క సినిమా చేసిన వెనక్కి తగ్గిన గాయత్రి జోషి ఇప్పుడు ఏకంగా భారీ వ్యాపార సామ్రాజ్యాన్ని రన్ చేస్తూ లగ్జరీ లైఫ్‌ను లీడ్ చేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారుతోంది. వికాస్, గాయత్రి జోషి ఇద్దరు కుమారులున్నారు.

# ప్రభాస్ ఇప్పుడు సందీప్ వంగా 'జైలు'లో

- స్పిరిట్ షూటింగ్ ప్రారంభం




డార్లింగ్ ప్రభాస్ అభిమానులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఆ రోజు రానే వచ్చేసింది. పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్, క్రేజీ డైరెక్టర్ సందీప్ రెడ్డి కాంబోలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక యాక్షన్ డ్రామా 'స్పిరిట్' షూటింగ్‌లో డార్లింగ్ ఈరోజు నుంచే పాల్గొంటున్నారు. దీంతో ఇండస్ట్రీలో కొత్త హాట్ టాపిక్ మొదలైంది . ప్రభాస్ ఇప్పుడు పూర్తిగా 'వంగా జైలులో' బందీగా ఉండబోతున్నారా అని ముచ్చటించుకుంటున్నారు. మామూ లుగా స్టార్ హీరోలు ఒకేసారి రెండు మూడు సినిమాలు చేస్తూ డేట్స్‌ను అడ్జెస్ట్ చేసుకుంటూ ఉంటారు. కానీ సందీప్ వంగా విషయంలో అది కుదరదు. లుక్ నుంచి మూడ్ వరకు కన్విన్స్‌గా ఉండాలంటే ఆర్టిస్ట్ పూర్తిగా ఒకే ప్రపంచంలో ఉండాలి అన్నది ఆయన స్టైల్. అందుకే ప్రభాస్‌కు కూడా బల్క్ డేట్స్ తప్పనిసరిగా కావాలనే షరతు పెట్టాడట. ఇక ప్రభాస్ కూడా ఈసారి పాత్ర డిమాండ్ ఎంత కఠినమో అర్థం చేసుకుని, పూర్తిగా వంగా కాంపౌండ్‌కి సరెండర్ అయ్యాడు. రాబోయే రెండు నెలల పాటు ఇతర చిత్రాలన్నింటినీ పక్కన పెట్టి 'స్పిరిట్'పైనే ఫోకస్ పెట్టబోతున్నాడు. ఇటీవల విడుదలైన డార్క్ ఆడియో టీజర్‌లో ప్రభాస్ ఒక సీరియస్ పోలీస్‌గా, మరోవైపు ఖైదీలా కనిపించిన గ్లింప్స్ భారీ హైప్ క్రియేట్ చేశాయి. అదే ఇమేజ్‌లో ఇప్పుడు రాపిడ్ ఫైర్ షూటింగ్ ప్రారంభమైంది. వంగా మార్క్ వైలెన్స్, ప్రభాస్ కటౌట్ కలిసి రావడంతో ఏమేరకు ఇంటెన్సిటీ ఉండబోతుందో ఫ్యాన్స్ ఊహించగలు గుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న భారీ షెడ్యూల్‌లో కీలకమైన యాక్షన్ సన్నివేశాలు, రా ఎమోష న్స్‌తో కూడిన సీన్స్ చిత్రీకరిం చబోతున్నారు. వంగా ఒకసా రి కెమెరా ఆన్ చేస్తే అవుట్ పుట్ ఏ స్థాయిలో ఉంటుందో అర్జున్ రెడ్డి, యానిమల్ చూసిన తర్వాత అందరికీ తెలిసే ఉంటుంది. ఇన్నాళ్లుగా ఫ్యాన్స్ ఎదురుచూసిన 'స్పిరిట్' ఇప్పుడు వేగంగా పరుగులు పెడు తుంది. ప్రభాస్ ఇంటెన్స్ లుక్, వంగా మాస్-సైకో విజన్ కలిసితే కల్ట్ క్లాసిక్ తప్పదనే ఫీలింగ్ అభిమానుల్లోనే కాదు, ఇండస్ట్రీ వర్గాల్లో కూడా కనిపిస్తోంది. షూటింగ్ అధికారికంగా ప్రారంభమైన నేపథ్యం లో, ఇప్పటి నుండి నుంచి రెగ్యులర్‌గా 'స్పిరిట్' అప్డేట్స్ రాను న్నాయి. సోషల్ మీడియా మొత్తాన్ని షేక్ చేయడానికి ఈ కాంబినేషన్ సిద్ధమైంద నడంలో సందేహమే లేదు. వంగా జైలులో ప్రభాస్ లాక్ అయిన నేపథ్యం లో ఈ రెండు నెలలు ఫ్యాన్స్‌కు నాన్ స్టాప్ ఎగ్జైట్మెంట్ ఇవ్వడం ఖాయం

## మళ్లీ వరల్డ్ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా రోహిత్ శర్మ..!

ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి నెంబర్ స్థానానికి చేరుకున్నాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ రాడిల్ మిచెల్‌ను అధిగమించి నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. గత రెండు మ్యాచుల్లో రేటింగ్ పాయింట్లు తగ్గడంతో రాడిల్ ర్యాంకు దిగజారింది. త్వరలోనే దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ప్రారంభం కానున్న క్రమంలోనే రోహిత్ అగ్రస్థానానికి దూసుకెళ్లాడు. రోహిత్ నంబర్ వన్ స్థానాకి చేరుకోవడంతో టీమిండియా అభిమానులు జట్టుకు శుభ సంకేతంగా భావిస్తున్నారు. ఇక ర్యాంకుల్లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 4వ స్థానంలో, విరాట్ కోహ్లీ 5వ స్థానంలో, శ్రేయాస్ అయ్యర్ ఒక ర్యాంకు దిగజారి 9వ స్థానానికి చేరుకున్నాడు. మిచెల్ అగ్రస్థానాన్ని కోల్పోయినప్పటికీ న్యూజిలాండ్ ఇతర ప్లేయర్స్ రాణించారు. రచిన్ రవీంద్ర ఒక స్థానం ఎగబాకి 12వ స్థానానికి చేరుకున్నారు. డెవాన్ కాన్వే 11 స్థానాలు ఎగబాకి 31వ స్థానానికి చేరాడు. వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హెూప్ తన అజేయ సెంచరీతో ర్యాంకింగ్స్‌లో ఎగబాకి 8వ స్థానంలో నిలిచాడు. ఇక బౌలర్లలో మిచెల్ శాంట్నర్, మాట్ హెన్రీల అద్భుత ప్రదర్శన చేయడంతో ర్యాంకులు పెరిగాయి. శాంట్నర్ 6వ స్థానం, హెన్రి 10వ స్థానంలో నిలిచాడు. జింబాబ్వే స్టార్ ఆటగాడు సికందర్ రజా తొలిసారిగా టీ20 అంతర్జాతీయ ఆల్ రౌండర్ ర్యాంకింగ్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకొని చరిత్ర సృష్టించాడు. ట్రై-సిరీస్‌లో అతని ఆల్ రౌండ్ ప్రదర్శన చేసి అందరి ప్రశంసలు అందుకున్నాడు. టెస్టుల్లో బౌలర్స్, ఆల్‌రౌండర్ల ర్యాంకుల్లో ర్యాంకులు మారాయి. ఇంగ్లండ్‌కు చెందిన ఓలీ పోప్ ఇప్పుడు 24వ స్థానానికి చేరుకున్నాడు. బంగ్లాదేశ్‌కు చెందిన తైజుల్ ఇస్లాం 15వ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టెస్ట్ బౌలర్లలో 5వ స్థానానికి ఎగబాకాడు. ఆల్ రౌండర్ల జాబితాలో బెన్ స్టోక్స్ రెండవ స్థానానికి చేరగా.. ఆల్‌రౌండర్ల జాబితాలో చెందిన రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇదిలా ఉండగా.. ఇటీవల రోహిత్ శర్మకు అరుదైన గౌరవం దక్కింది. రాబోయే టీ20 ప్రపంచ కప్-2026కి ఐసీసీ అతన్ని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. ఈ టోర్నమెంట్ భారత్-శ్రీలంక వేదికగా జరుగనున్నది. రోహిత్ ఇప్పటివరకు తొమ్మిది టీ20 ప్రపంచ కప్‌లలో ఆడాడు. ఇందులో 2024లో టీమిండియా టైటిల్ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. 47 టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో 1,220 పరుగులు చేసిన రోహిత్ ఈ కొత్త పాత్ర పోషించనున్నాడు.

## ధర్మేంద్ర మరణంపై హేమమాలిని భావోద్వేగ నివాళి .. కన్నీటి సందేశంతో లేఖ



బాలీవుడ్‌కు ఎన్నో సూపర్ హిట్స్ అందించిన లెజెండరీ నటుడు ధర్మేంద్ర ఇక లేరనే వార్త భారతీయ సినీ ప్రపంచాన్ని విషాదంలో ముంచేసింది. నవంబర్ 24న ఆయన తుదిశ్వాస విడిచినప్పటి నుంచి అభిమానులు, సినీ ప్రముఖులు షాక్‌లో ఉన్నారు. అయితే, తన జీవిత భాగస్వామిని కోల్పోయిన బాధను నిశ్శబ్దంగా అనుభవించిన హేమ మాలిని, మొదటిసారి సోషల్ మీడియా ద్వారా హృదయాన్ని హత్తుకునే సందేశాన్ని పంచుకున్నారు. ట్విట్టర్‌లో తన భర్తని తలచుకుంటూ హేమమాలిని ఎమోషనల్‌గా ఇలా రాశారు. ధరమ్‌జీ నాకు భర్త మాత్రమే కాదు%ొ% నా ఇద్దరు పిల్లలకు ప్రేమను పంచిన తండ్రి. నాకు స్నేహితుడు, మార్గదర్శి, కవి, దారిచూపే వెలుగు. కష్టసుఖాల్లో నా వెన్నంటే నిలిచిన శక్తి ఆయనే. ఆమె ప్రతి మాట కూడా తన ఆవేదనను మరింతగా ప్రతిబింబిస్తూ ఉంది. వ్యక్తిగతంగా ధర్మేంద్ర ఎంత పెద్ద స్టార్ అయినా అత్యంత సరళ స్వభావం కలిగిన వారని, అదే ఆయనను అందరికీ ఎంతో దగ్గర చేసినదని హేమమాలిని గుర్తుచేసుకున్నారు. ఆయన లేని లోటు మాటల్లో చెప్పలేనిది. ఈ ఖాళీ జీవితాంతం అలాగే ఉంటుంది. ఇన్నేళ్ల బంధం తర్వాత జ్ఞాపకాలే ఓదార్పుగా మిగిలాయి అంటూ ఆమె బాధను వ్యక్తం చేశారు. ఈ పోస్ట్‌తో పాటు ఆమె ధర్మేంద్రతో ఉన్న పలువురు మధుర జ్ఞాపకాల ఫోటోలను కూడా షేర్ చేయడంతో అభిమానులు కన్నీరు పెట్టుకున్నారు. డిసెంబర్ 8న ఆయన 90వ ఏట అడుగుపెట్టాల్సి ఉండగా, అంతకు ముందే ఇలా జరిగిపోవడం నిజంగా హృదయవిదారకం. పవన్ హన్స్ శ్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలు పూర్తి కాగా, బాలీవుడ్ అంతా ఆయనకు నివాళులర్పిస్తోంది. హేమమాలిని తన సందేశంలో చివరగా..ఆయన దూరమైనా జ్ఞాపకాలు ఎప్పటికీ నాతోనే ఉంటాయి అంటూ హృదయాన్ని తాకే విధంగా రాసుకొచ్చింది . ఈ క్లిష్ట సమయంలో హేమమాలిని ధైర్యంగా ఉండాలని ఆమె అభిమానులు, సినీ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు. ధర్మేంద్ర ఇక లేరనే విషయాన్ని అభిమానులు ఏ మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు.

## రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్లో కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు

- గ్రౌండ్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్, నాయకులు.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 27/ అక్షరం న్యూస్ -: కొత్తగూడెం ఏరియాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు శుక్రవారం ది.28/11/2025 నుండి ఆదివారం 30/11/2025 వరకు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు జరగనున్నాయి, శుక్రవారం ప్రారంభం కానున్న సందర్భంగా అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు గ్రౌండ్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించడం జరిగింది, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు మన కొత్తగూడెం ఏరియాలో జరుగుతున్న సందర్భంగా అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, క్రీడాకారులు, మరియు ఏరియాలో ఉన్న ప్రజలు ఉత్సాహంగా కుటుంబ సమేతంగా కబడ్డీ పోటీలను తిలకించవలసిందిగా కోరడమైనది. కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు కొత్తగూడెం ఏరియాలో నిర్వహించడం పట్ల క్రీడాకారులు, ఉద్యోగులు నాయకులు, కార్యకర్తల, హర్షం వ్యక్తం చేశారు, కొత్తగూడెం ఏరియా ఉద్యోగులందరూ కుటుంబ సమేతంగా ఈ యొక్క కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలను తిలకించాల్సిందిగా అందర్నీ కోరడమైనది, ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అధికారులు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ భీముడు, జనరల్ కెప్టెన్ వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి నాయకులు, ఎం.కొమురయ్య, గులాం గౌస్, క్రీడాకారులు, నాయకులు కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీషు ఒలంపియాడ్, ఎడ్యుకేస్ట్ టాక్ లో ప్రతిభ చాటిన ఇల్లందకుంట విద్యార్థులు




కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 27/అక్షరం న్యూస్:
ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల స్థాయి తెలంగాణ ఎడ్యుకేస్ట్ టాక్ మండల స్థాయి పోటీలలు గురువారం రోజున పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సమక్షంలో మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, ఇల్లందకుంట, మోడల్ స్కూల్ టేకుర్తి పాఠశాల విద్యార్థులు పెన్ పేపర్ కాంపిటీషన్ రాత పరీక్ష, ఎలోకేషన్ ఉపన్యాస పోటీ నిర్వహించగా ఇల్లందకుంట పాఠశాల నుండి ఉపన్యాస పోటీలో ఎం. రచన 9వ తరగతి విద్యార్థిని ప్రథమ స్థానం సాధించి జిల్లాకి ఎంపిక అయ్యారు. అలాగే పెన్ పేపర్ రాత పరీక్ష పోటీలో బి రాజేష్ 9 వ తరగతి విద్యార్థి ప్రథమ స్థానం సాధించి జిల్లాకి ఎంపిక కావడం అయ్యారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మీన్ నజ్మీమ్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండలంలోని ఆంగ్ల ఉపాధ్యాయులు ఆర్. వేణుగోపాల చారి, సిహెచ్. వేణు, కే. సత్యం, జి. కిషన్, టి. ఉమాదేవి, ఎం. సదానంద రెడ్డి, పి. పద్మ, ఎస్. కిషన్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థిని రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ ఎంపిక



వ ు వ ా బ ా బ ా బ ా ద్ /కేసముద్రం /నవంబర్ 26/అక్షరం న్యూస్ :-
ఈనెల 24వ తేదీన మహబూబాబాద్ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు జరిగిన మహబూబాబాద్ జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ ఎంపిక క్రీడోత్సవాల్లో, జెడ్పిహెచ్ఎస్ కేసముద్రం స్టేషన్ విద్యార్థి బానోత్ అలేఖ్య అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ తెలిపారు. ఈ పోటీలు ఈనెల 28 నుండి 30 వరకు సంగారెడ్డి జిల్లాలోని సెయింట్ ఆంటోనీ పాఠశాలలో జరుగుతాయని, తెలిపారు.
ఎంపికైన అలేఖ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, ఉపాధ్యాయులు పి నరసింహారెడ్డి, ఎం సదయ్య, సురేష్, మధు,భద్ర సింగ్,కే శ్రీనివాస్, మదన్మోహన్,జి శ్రీనివాస్, విజయ్ చందర్, కృష్ణవేణి, శ్రీవిద్యతోపాటు, సీనియర్ క్రీడాకారులు ఎం యాకయ్య, ప్రవీణ్, సుధాకర్ బిక్షపతి, వెంకన్న తదితరులు అభినందించారు.

# జయప్రదంగా ముగిసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన




- వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న 4000 మంది విద్యార్థులు, ఏడు విభాగల్లో 700 కు పైగా ప్రదర్శనలు
- విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా చూడాలీ
- జీవితంలో ఎన్ని సార్లు ఓడిపోయినా , గెలిచేదాకా ప్రయత్నించ్చాలీ
- విమర్శించడం మానేసి ఉద్యమించాలీ జిల్లా కలెక్టర్ : జితేష్ వి పాటిల్
- వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు విద్యాశాఖాధికారిణి : బి.నాగలక్ష్మి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 27/ అక్షరం న్యూస్: గత మూడు రోజులుగా కొత్తగూడెం సెయింట్ మేరీస్ పాఠశాల నందు నిర్వహించిన జిల్లా స్థాయి శాస్త్ర విజ్ఞానిక ప్రదర్శన విజయవంతం అయిందని జిల్లా విద్యాశాఖాధికారిణి బి. నాగలక్ష్మి, జిల్లా సైన్స్ అధికారి సంపత్ కుమార్ లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా నుంచి వివిధ పాఠశాలల నుండి సుమారు 4000 మంది విద్యార్థులుపాల్గొని ..... 700కు పైగా వివిధ అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారని వివరించారు. ఈ వేడుకలు పండుగ వాతావరణము ను తలపించాయాన్ని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం, మంచి నీటి ఏర్పాట్లతో పాటు, పాఠశాల ప్రాంగణం విద్యార్థిని విద్యార్థులతో స్వాగత నృత్యాలతో కళకళలాడిందనీ , వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతానికి కృషి చేసిన అధికారులకు,పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ,కార్యాలయ సిబ్బంది, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

### మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జీవితం ఆదర్శం జిల్లా కలెక్టర్: జితేష్ వి పాటిల్



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సెయింట్ మేరీస్ స్కూల్ నందు మూడు రోజుల పాటు జరిగిన వైజ్ఞానిక ప్రదర్శన గురువారంతో జయప్రదంగా ముగిసాయి. వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుకలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి బాల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలే తొలిమెట్టు అని, విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి మరియు అవగాహన పెంపొందించడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని అన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు లభించిన వివిధ అంశాలపై అవగాహనను భవిష్యత్తులో ఉపయోగించుకోవాలని సూచించారు. గెలుపు ఓటములను సమానంగా చూడాలని , తాను స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని ప్రయోగం చేసానని ,కానీ తనకు ప్రైజ్ రాలేదని, అయినా బాధపడక ముందుకెళ్ళానని,
ఆటలాడుతూనే తాను చదివానని, తన చిన్ననాటి




జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. శాస్త్రవేత్తల కృషి పట్టుదల వలన ఎన్నో విధాలుగు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిలో కి వచ్చిందని, వారి కృషితో చేసిన అద్భుతాలను ఈ రోజు మనం అనుభవిస్తున్నామని అన్నారు .ప్రతీ విద్యార్థి ఎన్ని సార్లు తన జీవితంలో ఓడిపోయినా , గెలిచేదాకా ప్రయత్నించాలని , విమర్శించడం మానేసి ఉద్యమించాలని వాటి ఫలితాలు భావితరానికి మీరు అందచేయాలనీ విద్యార్థులకు సూచించారు .మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జీవితాన్ని చదువుకోవాలని సూచించారు.

### విద్యార్థుల అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి విద్యాశాఖాధికారి బి.నాగలక్ష్మి

విద్యాశాఖాధికారి బి.నాగలక్ష్మి మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్తు మరియు విజ్ఞానాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు . ఈ ప్రయోగాలన్నీ పాఠశాలస్థాయిలో అందుబాటులోకి వచ్చేవిధంగా కృషి చేయాలని కోరారు. విద్యార్థుల అభివృద్ధి దేశాభి వృద్ధి అని ఆ దిశగా అందరూ కృషి చేయాలని సూచించారు. జిల్లా సైన్స్ అధికారి బి.సంపత్ కుమార్ కృషి ని ప్రశంసించారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన నిర్విఘ్నంగా జరగటానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముందుకు నడిపించారని వారికి జిల్లా విద్యాశాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. వివిధ మండల విద్యా శాఖాధికారులు , ప్రధానోపాధ్యాయులు ,సంఘాల నాయకులు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు .ప్రయోగాలతో పాటు వివిధ అంశాలలో కూడా విద్యార్థులు



ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ ఇతర అధికారులు ,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న విద్యార్థులకు మొదటి ,రెండవ , మూడవ స్థానం పొందిన విద్యార్థులకు మెమెంటో తో పాటు మెరిట్ సర్టిఫికెట్ మరియు పాల్గొన్న ప్రతి విద్యార్థికి మరియు గైడ్ టీచర్ కు మెరిట్ సర్టిఫికెట్ ఇవ్వటం జరిగింది. వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణకు సహకరించిన సెయింట్ మేరీస్ పాఠశాల హెచ్ ఎం సిస్టర్ రూబీ మరియు యాజమాన్యంను గౌరవ కలెక్టర్ మరియు డిఈఓ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నీరజ ,

### సెయింట్ మేరీస్ హెచ్ఎం సిస్టర్ రూబీ ,

జిల్లా మానిటరింగ్ అధికారులు నాగ రాజా శేఖర్, సైదులు ,సతీష్ మండలం విద్యాశాఖాధికారులు మధురవాణి , బాలాజీ, జూంకిలాల్ ,సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు సంజీవరావు ,రాములు ,ద్రౌపతి,సత్యనారాయణ రెడ్డి , మాధవరావు ,మీడియా ఇంచార్జెస్ షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మహిళల ఔత్సాహిక పారిశ్రామిక అభివృద్ధి అవగాహన సదస్సు లో
- జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-27 అక్షరం న్యూస్‌బీ
జిల్లాలోని మహిళలు ప్రభుత్వం అందించే సహకారాలను అందుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఔత్సాహిక మహిళ పారిశ్రామికవేత్తల అవగాహన సమావేశంలో హాజరైన మహిళలకు పిలుపునిచ్చారు.



మహిళల పారిశ్రామిక అభివృద్ధి పై వీ హబ్ మరియు సర్ఫ్ సంస్థ సంయుక్తంగా జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మహిళలు వ్యాపార రంగంలో ఎదిగి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, వీలైనంత మేరకు వివిధ రంగాలలో మహిళలకు అవకాశం కల్పించేందుకు బాటలు వేస్తుందని అన్నారు. వీ హబ్ ద్వారా కాలేజీల్లో చదువుతున్న బాలికలకు విద్య తర్వాత ఉపాధి అవకాశాలు పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఉద్యోగాలపై మాత్రమే కాకుండా నూతనంగా వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన అవగాహన కల్పించామని అన్నారు.వీ హబ్ ద్వారా అందించే అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వీ హబ్ రీజినల్ సెంటర్ త్వరలో పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనిలో జిల్లాలోని మహిళలందరూ రిజిస్టర్ అయి నూతన కోర్సులు నేర్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లాలోని మదర్ థెరిస్సా ,ట్రినిటీ, మరియు జెఎన్టియు మంథని కళాశాలకు, సంబంధించిన విద్యార్థిని,విద్యార్థుల లతోపాటు స్వశక్తి సంఘాల మహిళలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తనుగుల చెక్ డ్యాం నిర్మాణం లోపం

# వల్లే కూలిపోయింది. బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు..ప్రణవ్..

- కౌశిక్ రెడ్డి బోగస్ ప్రచారాలు మానుకోవాలి.
- ఇసుక దందా,క్వారీలు మొదలు పెట్టింది ఎవరు?అధికారంలో ఉన్నప్పుడు మానేరును బీఆర్ఎస్ నాయకులు చెర పట్టారు.
- హరీష్ రావు ను రాజకీయం నుండి రాజీనామాకు తీసుకొచ్చాడు కౌశిక్ రెడ్డి.
- ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటాం.
- కాంక్రీట్ కు,గుండు రాయికి తేడా తెలవని వ్యక్తి కౌశిక్ రెడ్డి.
- అబద్ధాల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీకి ఆస్కార్ అవార్డ్ ఇవ్వొచ్చు.



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్..

కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 27/అక్షరం న్యూస్: జమ్మికుంట మండలం తనుగుల పరిధిలోని శంభునిపల్లి-గుంపుల చెక్ డ్యాంపై విచారణ కొనసాగుతుందనీ మరో నాలుగైదు రోజుల్లో ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ పూర్తిస్థాయి నివేదికరాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో చెప్పినట్టు ప్రజాధనాన్ని ఎవరు దుర్వినియోగం చేసిన ఊరుకోమని హెచ్చరించారు.ఈ రాష్ట్రంలో ఇసుక మాఫియాకు ప్రధాన కారణం బిఆర్ఎస్ పార్టీ నాయకులని,వాస్తవాలు తెలుసుకోకుండా హరీష్ రావు మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని,ఒకవేళ చెక్ డ్యాం పేల్చితే దాని ఆనవాళ్లు చుట్టుపక్కల పరిసరాల్లో ఉంటాయి కదా చిన్న పటాకా పేలిస్తేనే చల్లాచదరవుతాయనీ అలాంటిది ఇంత పెద్ద చెక్ డ్యాం పేల్చారని ఆరోపణ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు వాటి ఆనవాళ్లు చూపించడం లేదని అన్నారు.కరీంనగర్ వేదికగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు విసిరిన సవాల్ కు కౌశిక్ రెడ్డి స్పందించడం హాస్యాస్పదమని కాంక్రీట్ కి,గుండు రాయికి తేడా తెలవని కౌశిక్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటనీ,చెక్ డ్యాం పేల్చారు అంటున్న బీఆర్ఎస్ నాయకులు కాంక్రీట్ లో జిలేటిన్ స్టిక్స్ పెడతారా లేదా కుంగిన ప్రదేశం నుండి దూరంగా ఉన్న బండరాలలో పెడతారా అని ప్రశ్నించారు?గతంలో మేము పరిశీలించినప్పుడు అక్కడ ఇలాంటి ఆనవాళ్లు ఏం కనబడలేదని,యధాస్థితిలో ఇల్లు నిర్మించేటప్పుడు కానీ చెక్ డ్యాం కట్టేటప్పుడు కానీ కింద రాళ్లు వేసి కడతారో అలాగే సమాంతరంగా రాళ్లు ఉన్నాయని,కౌశిక్ రెడ్డి మెదడు సరిగా పనిచేయదని అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని అన్నారు.నాసిరకమైన నిర్మాణం,కమీషన్ల కక్కుర్తి కోసం నిర్మాణాలు చేపట్టడం ద్వారానే ఇలాంటి నష్టం జరిగిందని,ఇసుకపై నిర్మాణం చేపట్టడం వలన ఇంతటి అనార్థం జరిగిందని,గతంలో 2022 లో కూడా ఈ చెక్ డ్యాం కుంగిందని ఇక్కడి రైతులే చెప్తున్నారని దీంతోపాటు విలాసాగర్,తనుగుల,మల్లారెడ్డిపల్లి,పెద్దపల్లి జిల్లాలోని నాలుగు చెక్ డ్యాంములు ఆనాడు కూలిపోయాయని అన్నారు.



### నీటి పారుదల శాఖలో ఐదేళ్ల అనుభవం ఇదేనా హరీష్ రావు?ప్రణవ్..

ఐదేళ్లపాటు నీటిపారుదల శాఖ మంత్రిగా చేసిన హరీష్ రావు కౌశిక్ రెడ్డి మాయలో పడ్డారని అందుకే హరీష్ రావు ను రాజకీయం నుండి రాజీనామా వరకు కౌశిక్ రెడ్డి తీసుకొచ్చారని ప్రణవ్ అన్నారు.హరీష్ రావుతో పాటు అక్కడ ఉన్న మాజీ మంత్రి గంగుల కమలాకర్ కి కూడా ఈ విషయంపై అవగాహన ఉందని అందుకే అక్కడ ఏం మాట్లాడలేదని అన్నారు.గుంపుల రామభద్ర స్వామి సాక్షిగా బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు.మరోవైపు కౌశిక్ రెడ్డి బోగస్ ప్రచారాలు చేస్తాడని,అబద్ధాలు చెప్పడంలో బీఆర్ఎస్ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు రమేష్,పరశు రామ్,మహిళా అధ్యక్షురాళ్ళు రేణుక,స్వప్న,సీనియర్ నాయకులు గుడెపు సారంగపాణి,ఆరుకాల వీరేశలింగం,పొనగంటి మల్లయ్య, దేశిని కోటి ,సదానందం,శివ,సలీం,శ్రీను,రామస్వామి మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికైన కల్వల విద్యార్థి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 27/అక్షరం న్యూస్ :-

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల విద్యార్థి బాస్కెట్బాల్ ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్,ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్ జి ఎఫ్ ఐ ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 విభాగంలో ఎంపికలు జరిగిన సందర్భంగా గుండగాని ఉజ్వల్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ఒక ప్రకటనలు తెలిపారు.కాగా ఈ పోటీలు నవంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్,కండ్ల కొయ్య మేడ్చల్, మల్కాజ్ గిరి జిల్లా నందు రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలో పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యార్థున్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఏకాంబరం, బి. సత్యనారాయణ, టీ. సదానందం, వి.నాగేందర్, ఎం. యకంబ్రం,రాజేంద్ర చారి,ఎం. శ్రీనివాస్, బాల్ షవరెడ్డి, ఎండి. జుబేర్ అలీ,కె.పార్వతి, వి. రాము, నాగరాజు, లింగయ్య, ఉదయ్, సునీల్ , రాధా తదితరులు అభినందించారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 27(అక్షరం న్యూస్)



కొలనూర్ -ఓదెల రైల్వే స్టేషన్ల మధ్య కొలనూర్ గ్రామ సమీపంలో దిగువ రైలు పట్టాల ప్రక్కన ఒక గుర్తు తెలియని పురుషుడు శవం గుర్తించినట్టు రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం ఓదెల కొలనూరు స్టేషన్ల మధ్య కొలనూరు గ్రామ సమీపంలో గుర్తుతెలియని రైలు కింద పడి మృతి చెందినట్లు తెలిపారు చనిపోయిన వ్యక్తి సుమారు 30 35 సంవత్సరాలు ఉన్నాడని మృతుడు బ్లూ ఫుల్ టీ షర్టు దానిపై తెలుపు డిజైన్ ఉన్నదని బ్లూ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడు అని అన్నారు మృతి చెందిన వ్యక్తి జేబులో తనిఖీ చేయగా చంద్రపూర్ నుండి తిరుపతికి టికెట్ ఉన్నట్టు గుర్తించామని తెలిపారు అంతేగాని ఎలాంటి గుర్తింపు కార్డు వస్తువు గాని లేవని మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ హాస్పటల్ రామగుండం మాచర్ల భద్రపరచడమైందని జి తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఎవరైనా మృతుడి వివరాల కోసం 9949 304574 మరియు 871265 8604 కి కాల్ చేయాలని హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు

## అయ్యప్ప స్వాములకు టిఎన్జీఓ వారి అన్న సంతర్పణ



పెద్దపల్లి టౌన్ నవంబర్ 27 అక్షరం న్యూస్

పెద్దపల్లిలోని స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో పెద్దపల్లి టిఎన్జీఓ సంఘం అధ్యక్షుడు మరియు ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ శ్రీ బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములందరికీ గురువారం రోజున అన్న సంతర్పణ భిక్ష కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీఎన్జీఓ నాయకులు పాల్గొని అయ్యప్ప స్వాములందరికీ భక్తి శ్రద్ధలతో వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలా టిఎన్జీఓ తరపున ఒక రోజు అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములందరికీ అన్న సంతర్పణ చేయడం సంఘానికి సంప్రదాయంగా మారిందని, ఈ కార్యక్రమంతో ఆ అయ్యప్ప స్వామి కటాక్ష అనుగ్రహంతో పాటు , స్వాములందరి ఆశీస్సులు సంఘంపై సంవత్సర కాలంపాటు ఉండి పెద్దపల్లి జిల్లా ఉద్యోగులకు రక్షగా ఉంటుందని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పీఏఓ ప్రభాకర్ టీఎన్జీఓ కార్యదర్శి శ్రీపుల్క సత్యనారాయణ, ట్రెజరర్ ఆడెపు శ్రీనివాస్, సహాధ్యక్షులు శ్రీధర్, కొమురయ్య, టీఎన్జీఓ పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, రామగుండం అధ్యక్షులు జగన్, మహిళా విభాగం అధ్యాకురాలు అనిత, సౌమ్య, శివ, శ్రీనివాస్, ప్రేమ్, సంతోష్, నిఖిల్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రాజి రెడ్డి,రాజాప్రసాద్ లు పాల్గొన్నారు.

## చెరుకు గణేష్ నేత్రాలు సజీవం

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 27(అక్షరం న్యూస్)



ఓదెల మండల కేంద్రానికి చెందిన వార్త దినపత్రిక పాత్రికేయులు చెరుకు శంకరయ్య కుమారుడైన చెరుకు గణేష్ గురువారం మరణించగా నేత్రదానం గురించి సూత్రాల స్వామి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా పై విషయం పై కుటుంబ సభ్యులు అంగీకరించడంతో సదా ఆశయ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి, డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో ఎల్విపి టెక్నీషియన్ గాజుల సతీశ్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించారు.

ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లి తండ్రి చెరుకు పద్మ, శంకరయ్య, అక్క బావ ఈశ్వరి, రంజిత్ లకు, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాతం మల్లేశం , కొంద్ర వేణు,అల్లం సతీష్, మేరుగు సారంగం, జీడి నవీన్ , సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, అధ్యక్షులు రామకృష్ణారెడ్డి , ముఖ్య సలహాదారులు రమేష్ ప్రచార కార్యదర్శి వాసు అభినందనలు తెలిపారు.

## డిసిసి అధ్యక్షురాలు తోట దేవీప్రసన్నను అభినందించిన మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్.ఆర్.ఆర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 26/అక్షరం న్యూస్:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవిప్రసన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఆర్ఆర్ఆర్ ఆమెను అభినందించారు. భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ భవిష్యత్తు కార్యక్రమాలపై ముఖ్యమైన సలహాలు, సూచనలు చేశారు. పార్టీ బలోపేతం, కేడర్‌కు ఉత్సాహం, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సాగాల్సిన పార్టీ చైతన్య కార్యక్రమాలపై పలు సలహాలు ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఉన్నారు.

## ఉపాధ్యాయుల పిఆర్సి వెంటనే ప్రకటించాలి

- టీఎస్ యుటిఎఫ్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడిగా లక్ష్మా , ప్రధాన కార్యదర్శిగా జి. నాగేశ్వరావు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 27/ అక్షరం న్యూస్: లక్ష్మీదేవి పల్లి మండలం మహాసభల సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు మరియు పిఆర్సిని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. టెట్ నుండి 2010 కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు.ఆనందం టీఎస్ యుటిఎఫ్ లక్ష్మీదేవి పల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా లక్ష్మా ప్రధాన కార్యదర్శిగా జి నాగేశ్వరావు ఉపాధ్యక్షులుగా అనసూయ, సురేష్ కార్యదర్శులుగా కృష్ణ, పూర్ణచందర్రావు మాధవి లక్ష్మి ఆడిటర్ గా బాలు ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా హాథిరాం వ్యవహరించారు. ఈ మహాసభలకు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కృష్ణ, టీఎస్ యుటిఎఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎం రాజయ్య, జిల్లా కార్యదర్శులు పద్మారాణి ,తావూరియా జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ దాసు, సుజాతనగర్ మండల కమిటీ సభ్యులు రామదాసు ,రాజారావు శంకర్ వరలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అటెండర్ మృతి

రామగిరి, (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 27 అక్షరం న్యూస్:



నవాబ్‌పేట గ్రామానికి చెందిన గోదావరిఖని ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ కట్ట సంజీవ్ (55) గురువారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. గుండె సంబంధిత సమస్యలు రావడంతో ఇటీవలి ఆయన ఆరోగ్యం క్షీణించింది. దీంతో కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు.సంజీవ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు.

## భరోసా స్వచ్ఛంద సంస్థ కొమురయ్యకు వాకింగ్ స్టాండ్ అందజేత




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని జవహర్ నగర్ లో నివాసం ఉండే కొమురయ్య గత కొద్దిగా కాలంగా అనారోగ్యంతో నడవలేక బాధపడుతునాడు. విషయం తెలుసుకున్న భరోసా సంస్థ నిర్వాహకురాలు నసీమా కొమురయ్యకు వాకింగ్ స్టాండ్ అందజేశారు. అదేవిధంగా కొమురయ్య త్వరగా కోలుకోవాలని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వచ్ఛంద సేవకులు బొల్లం మధుబాబు, సరస్వతి పాల్గొన్నారు

## ఎన్నికలకు ముందోమాట తర్వాత మరోమాట

- ఎమ్మెల్యే తీరుపై న్యాయవాదుల గుస్సా సరైందే
- జిల్లాకేంద్రంలోనే కోర్టు ఏర్పాటు చేయాలి
- అండగా ఉంటామన్న బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల



పెద్దపల్లి టౌన్ నవంబర్27 అక్షరం న్యూస్

ఎన్నికలకు ముందు ఒకమాట. ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరోమాట మాట్లాడటం విడ్డూరంగా ఉందని పెద్దపల్లి బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకేంద్రంలోనే జిల్లా న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ సభ్యులు గుజ్జులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలవడానికి ప్రజలకు లేనిపోని ఆశలను చూపించి, గెలిచిన అనంతరం తప్పించుకుని తిరిగడం మంచిది కాదన్నార్. ప్రజాజీవితంలో ఉన్నవారు ఇతరుల పట్ల మర్యాదను కలిగి ఉండాలని, పదవులు శాశ్వతం కాదని హితవు పలికారు. న్యాయవాదుల పట్ల ఎమ్మెల్యే విజయరమణారావు వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. జిల్లా కేంద్రంలోనే న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని విజయరమణారావుకు సూచించారు. న్యాయవాదులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, ఆందోళనలు తీవ్రతరం కాకముందే అందరికీ అందుబాటులో ఉండేలా కోర్టు ప్రాంగణాన్ని నిమ్మించాలని డిమాండ్ చేశారు. గుజ్జులను కలిసిన వారిలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్, సభ్యులు మామిడిపల్లి శరత్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతి సింగ్, రమేష్ గౌడ్, సొన్నాయిటంకం అశోక్, ఆసరి రమేష్, మౌటం శ్రీనివాస్, పుట్ట శ్రీకాంత్ తదితరులు ఉన్నారు

## డాక్టర్ రేట్ పొందిన, గండు స్రవంతికి ఘన సన్మానం..



పెద్దపల్లి టౌన్ నవంబర్ 27 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన గండు రంగయ్య విజయ దంపతుల కూతురు గండు స్రవంతికి శ్రీకట్ట మైసమ్మ ఆలయం దగ్గర ఘనసన్మానం చేసిన ఆలియా కమిటీ సభ్యులు పూల బొకే శాలువలు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఆలయ కమిటీ సభ్యులు అనంతరం బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణం చెందిన గండు స్రవంతి కోవిడ్ 19 బిపి యాంటి వైరల్ పరిశోధనలు చేసినందుకు హైదరాబాద్ నగరంలోని చైతన్య దీమేడీ యూనివర్సిటీ ఫార్మాసిటికల్ డాక్టరేట్ పొందిన గండు స్రవంతికి శుభాభినందనలు రైతు కుటుంబంలో జన్మించిన గండు స్రవంతి ఉన్నత చదువులు చదివినందుకు తల్లిదండ్రులకు ఎంతో ఆనందం ఇస్తుంది ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ బొడ్డుపల్లి రామ్మూర్తి దొడ్డుపల్లి జగదీష్ బొడ్డుపల్లి అశోక్ కృష్ణ గుడికందుల మల్లయ్య బొడ్డుపల్లి మొండయ ముత్తినూరి మల్లికార్జున్ భీమోజు సురేందర్ నక్క సంతోష్ నక్క సతీష్ ముక్కెర రాజసం తిర్రి శ్రీనివాస్ గౌడ్ మధునయ్య ముక్కెర శ్రీనివాస్ బొడ్డుపల్లి సంపత్ కుమారస్వామి గండు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

### విదేశీ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణా

## జర్మన్ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి పాల్గొన్న రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

విదేశీ పెట్టుబడులకు తెలంగాణా అత్యంత అనుకూల గమ్యస్థానమని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మా రంగాలకు ఒక మంచి ఎకో సిస్టమ్ ను రాష్ట్రంలో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో తనను కలిసిన జర్మన్ ఫ్రీడరిక్- ఎబర్ట్- స్టిఫ్టంగ్ ఫౌండేషన్ ప్రతినిధులు డా.సబీన్ ఫాండ్రిక్ , మిర్కో గుంథర్ , క్రిస్టోఫ్ మోహ్ర్ తదితరులకు రాష్ట్రం అమలు చేస్తున్న సులభతర పారిశ్రామిక విధానాలను, సంక్షేమ పథకాలను వివరించారు. అత్యంత ప్రతిభావంతులైన యువత రాష్ట్రంలో ఉన్నందున నైపుణ్యాలకు కొదవలేదని తెలిపారు. జర్మనీ-తెలంగాణా భాగస్వామ్యంలో వాణిజ్యం, పరిశ్రమల ఏర్పాటుకు తాము అన్ని విధాలా సహకరిస్తామని శ్రీధర్ బాబు చెప్పారు."ఇండస్ట్రీ భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (%ఙూఖ%) నెలకొల్పాం. పరిశ్రమలు తమకు అవసరమైన నైపుణ్యాల్లో యువతకు శిక్షణ ఇచ్చి నేరుగా నియమించుకునే అవకాశం ఇది కల్పిస్తుంది. దిగ్గజ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర స్కిల్స్ యూనివర్సిటీకి ఛైర్మన్ గా ఉన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో పరిశోధన, వినూత్న ఆవిష్కరణల కోసం ప్రత్యేక ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే సాఫ్ట్ వేర్ రంగంలో పనిచేస్తున్న నిపుణులకు రీ స్కిల్, అప్ స్కిల్లింగ్ లో ప్రత్యేక శిక్షణ అందజేస్తున్నాం.రాష్ట్రంలోని పారిశ్రామిక శిక్షణ కేంద్రాలన్నిటినీ అడ్వాన్సుడ్ ట్రెయినింగ్ సెంటర్లు (%ూజ%) గా అభివృద్ధి చేస్తున్నాం. షాప్ ఫ్లోర్ నైపుణ్యం ఇక్కడే అందించి పరిశ్రమలకు మానవ వనరుల కొరత లేకుండా చూస్తున్నాం. లైఫ్ సైన్సెస్ రంగంలో నూతన ఆవిష్కరణలు, ఇంక్యుబేషన్ కోసం జీనోమ్ వ్యాలీలో ఇటీవలే '1 బయో' ను ఏర్పాటు చేసాం. మెడికల్ ఫార్ములేషన్స్, వ్యాక్సిన్ పరిశోధనలకు ఇది వేదికగా ఉపకరిస్తుంది. ఫార్మా ఉత్పత్తుల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉండగా కొత్తగా ఏరో స్పేస్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు దానిని అధిగమించాయి. రూ.1300 కోట్లతో ఫ్రెంచ్ కంపెనీ సాఫ్రాన్ విమాన ఇంజన్ల మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాలింగ్ కేంద్రాన్ని నెలకొల్పింది. రఫేల్ యుద్ధ విమానల మరమ్మతులు, ఓవర్ హాలింగ్ ఇక్కడే జరుగుతాయి.కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సూచన మేరకు ఎంఎస్ ఎంఇ ల కోసం నూతన విధానాన్ని రూపొందించాం. ఈ రంగంలో ఆటోమేషన్ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఎంఎస్ ఎంఇ ల ద్వారానే లభిస్తాయి. రాష్ట్రం ఈ రంగానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చి సహకరిస్తోంది.రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు నాలుగు లక్షల మంది గిగ్ వర్కర్ల భద్రత, సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనలో తాము మిగిలిన రాష్ట్రాలతో పడటం లేదని, తమ పోటీ దేశాలతోనే అని సిఎం రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో చెప్పారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇక్కడి అద్భుతమైన ఎకో సిస్టం, చక్కని వాతావరణం వల్ల పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి.డేటా సెంటర్ల ఏర్పాటు వల్ల విద్యుత్తు అవసరాలు పెరుగుతాయి. సోలార్, పంప్డ్ స్టోరేజి విద్యుదుత్పాదన ద్వారా భవిష్యత్తులో కరెంటు కొరత రాకుండా 10 వేల మెగావాట్లు ఉత్పాత్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం.అమెరికాలోని ప్రతి ప్రముఖ కంపెనీకి ఇక్కడ కార్యాలయాలున్నాయి. చవకైన మానవ వనరులు, నైపుణ్యాల లభ్యత వల్ల ఈ రంగంలోకి విస్తృతంగా పెట్టుబడులు వస్తున్నాయి"



రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను శ్రీధర్ బాబు జర్మన్ ప్రతినిధి బృందానికి వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల వారి సాధికారతకు మార్గం సుగమం అయింది. 65 లక్షల మంది స్వయం సహాయక బృందాల మహిళలకు పావల వడ్డీ రాయితీ సదుపాయం కల్పించాం. దీనితో బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి 22 వేల కోట్ల రుణం తీసుకునే అవకాశం వారికి ఏర్పడింది. వాటితో మహిళలు ఎంట్రపెన్యూర్లుగా, వ్యాపారాల్లో ఎదుగుతున్నారు. యునైటెడ్ నేషన్స్ సస్టెయినబుల్ డెవలప్ మెంట్స్ గోల్స్ (%ఖచీూణ+%) ను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు. సమావేశంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు టిఎన్జీఓ వారి అన్న సంతర్పణ..



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 27 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లిలోని స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో పెద్దపల్లి టిఎన్జీఓ సంఘం అధ్యక్షుడు మరియు ఉద్యోగ సంఘాల జే ఏ సీ చైర్మన్ శ్రీ బొంకూరి శంకర్ గారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములందరికీ గురువారం రోజున అన్న సంతర్పణ (భిక్ష) కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీఎన్జీఓ నాయకులు పాల్గొని అయ్యప్ప స్వాములందరికీ భక్తి శ్రద్ధలతో వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలా టిఎన్జీఓ తరపున ఒక రోజు అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములందరికీ అన్న సంతర్పణ చేయడం సంఘానికి సంప్రదాయంగా మారిందని, ఈ కార్యక్రమంతో ఆ అయ్యప్ప స్వామి కటాక్ష అనుగ్రహంతో పాటు , స్వాములందరి ఆశీస్సులు సంఘంపై సంవత్సర కాలంపాటు ఉండి పెద్దపల్లి జిల్లా ఉద్యోగులకు రక్షగా ఉంటుందని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పీ ఏ ఓ ప్రభాకర్ గారు, టీఎన్జీఓ కార్యదర్శి శ్రీస్క సత్యనారాయణ, ట్రెజరర్ ఆడెపు శ్రీనివాస్, సహాధ్యక్షులు శ్రీధర్, కొమురయ్య, టీఎన్జీఓ పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, రామగుండం అధ్యక్షులు జగన్, మహిళా విభాగం అధ్యాకురాలు అనిత, సౌమ్య, శివ, శ్రీనివాస్, ప్రేమ్, సంతోష్, నిఖిల్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రాజి రెడ్డి,రాజాప్రసాద్ లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 27/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మండలం ఉప్పరపల్లి పల్లి గ్రామానికి చెందిన గంట వరాధ్వి - చిన్న వీరయ్య ల కుమార్తె భవాని వివాహం వరుడు నాగేందర్ తో కేసముద్రం మున్సిపాలిటీలోని హరిహర గార్డెన్ లో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి అక్షంతలు వేసిఆశీర్వదించారు.

## మాతా శిశు ఆరోగ్యం ప్రాధాన్యం సేవల్లో నాణ్యతే మా లక్ష్యం"

- జిల్లా వైద్యాధికారి డా. వాణిశ్రీ



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 27 అక్షరం న్యూస్‌బీ

జిల్లాలో మాతా%-%శిశు ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ స్పష్టం చేశారు. గురువారం ఆమె జిల్లా హాస్పిటల్ సర్వీసెస్ సమన్వయ అధికారి డా. శ్రీధర్‌తో కలిసి మాతా%-%శిశు కేంద్రంలో పీడియాట్రిక్ వైద్యులతో "సంకల్ప్" కార్యక్రమం నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.సమీక్ష అనంతరం పిల్లల వార్డులోని ఇంక్యుబేటర్లు, ఫోటోథెరపీ యూనిట్లను పరిశీలించిన డా. వాణిశ్రీ, శిశు మరణాలను తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పరికరాల వినియోగం, సంరక్షణ, శిశువులకు సమయానుకూల వైద్యం అత్యంత కీలకమని గుర్తు చేశారు.తదుపరి బంధం పల్లి, రంగంపల్లి బస్తీ దవాఖానలను సందర్శించిన ఆమె, అక్కడి ఓపి రిజిస్ట్రర్లు, అటెండెన్స్ రిజిస్ట్రర్లు పరిశీలించారు. ఓపి సంఖ్య పెంచేందుకు ప్రజల్లో అవగాహన కల్పించి, మెరుగైన వైద్యసేవల్ని అందించాలని సిబ్బందికి సూచించారు. రోగులకు అవసరమైన మందులు పూర్తిగా, నిర్ణిత డోసులతో ఇవ్వాలని, సిబ్బంది సమయపాలనలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. శ్రీరాములు, వైద్యాధికారి లక్ష్మీ భవాని, క్వాలిటీ మేనేజర్ అనీల్‌తో పాటు పీడియాట్రిక్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 27/అక్షరం న్యూస్ :-

మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థులు మహబూబాబాద్ లో మంగళ,బుధ వారాలలో జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.

ఈ సందర్భంగా సీనియర్స్ విభాగంలో సేంద్రియ ఎరువులు తయారు యంత్రంను ప్రదర్శించి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించడమే కాకుండా రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఊటుకూరి సాక్షర ను మరియు జూనియర్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించిన కుచన వైష్ణవిని ఘనంగా సన్మానించారు అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి మా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరచడానికి విద్యార్థులను సిద్ధం చేసిన పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు విష్ణును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్,ఎడ్యుకేషన్ టాక్ పోటీలు నిర్వహణ



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 27/అక్షరం న్యూస్ :-

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో జరిగిన కేసంద్రం మండలా స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ మరియు ఎడ్యుక్వెస్ట్ టాక్ పోటీలు జడ్పీహెచ్ఎస్ స్టేషన్ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుండి సుమారు ఈ పోటీలలో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు.మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులు ఆంగ్లభాష పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాల్సిందిగా తెలిపినారు.ఈ పోటీలలో విజేతలుగా ఎం వేద, జడ్పీహెచ్ఎస్ కల్వల, ఎం సహస్ర జెడ్పిఎస్ కల్వల, కే శ్రీవాణి జెడ్పిహెచ్ఎస్ తాళ్లపూస పల్లి, ఎండి, ఆఫ్రా నికాత్, జెడ్పిహెచ్ఎస్ కే సంద్రం స్టేషన్, ఏ విషయాలు టీఎస్ ఎంఎస్ కల్వల, ఎన్ రిత్విక్, టి ఎస్ ఎం ఎస్ కల్వల, డి, దేవి,కేజీబీవీ కేసంద్రం, జి చరణ్ టి ఎస్ ఎం ఎస్, కల్వల, ప్రథమ బహుమతులు గెలుపొంది జిల్లాస్థాయి పోటీలకు అర్హత పొందారు.ఈ కార్యక్రమంలో ఎల్తాబాదిలో కే శ్రీనివాస్,బి సత్యనారాయణ, అశోక్,జి కృష్ణవేణి,ఎల్ భద్ర సింగ్,ఎండి జావేద్,బి వీరభద్రం,శ్రీనివాస్ రెడ్డి,లింగమూర్తి, అర్చన, శివరాజ్, వీరబాబులు మరియు జడ్పీహెచ్ఎస్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి నరసింహ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ పట్టణ సుందరీకరణకు మరిన్ని నిధులు కేటాయిస్తాం..ప్రణవ్..

- వాకింగ్ ట్రాక్,చిల్డ్రన్ పార్క్ పనుల పరిశీలిన.
- నాణ్యతతో నిర్మించాలని సూచన.
- అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.



కరీంనగర్/హుజురాబాద్/నవంబర్ 27/అక్షరం న్యూస్:

హుజురాబాద్ పట్టణానికి ఆనుకొని ఉన్న మోడల్ చెరువు సుందరీకరణలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్నటువంటి చిల్డ్రన్ పార్క్,వాకింగ్ ట్రాక్ పనుల్లో నాణ్యత పాటించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధికారులు సూచించారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని మోడల్ చెరువు ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విశాల విస్తీర్ణం కలిగిన చెరువు ఇన్ని రోజులు అభివృద్ధికి నోచుకోలేదనీ,గొప్పగా పరిపాలించామని చెప్పిన నాయకులు ఎందుకు నిర్లక్ష్యం వహించారో వారికే తెలవాలి.మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హుజురాబాద్ పట్టణానికి సంబంధించి అభివృద్ధి కొరకు 15 కోట్ల నిధులు మంజూరు చేశామని,దాంట్లో భాగంగా పిల్లలకు ఆడుకోవడానికి,ఆహ్లాదానికి నిధులు కేటాయించామని,చెరువుకు రావడానికి ఇబ్బందిగా ఉన్న పిచ్చి మొక్కలు సైతం గత పాలకులు తొలగించే సమయం లేదా అని ప్రశ్నించారు? మోడల్ చెరువుతో పాటు గంగోనికుంట ను కూడా అభివృద్ధి చేస్తామని,హుజురాబాద్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు.గత పాలకులకు బురద చల్లే రాజకీయం తప్ప అభివృద్ధి పై ధ్యాస లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కమిషనర్ సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-27 అక్షరం న్యూస్‌బీ

విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించేందుకు చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి ఎఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ పక్కాగా నమోదు చేయాలని, ఉపాధ్యాయుల 95%, స్టూడెంట్ 85% హాజరు తప్పకుండా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయుల సెలవులు ఆన్ లైన్ లో నమోదు అయ్యేలా హెడ్ మాస్టర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 85 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి మెరుగైన ఫలితాల సాధనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహించాలని, ప్రతి విద్యార్థి పై ఫోకస్ పెట్టి 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో పిల్లలకు మెరుగైన పద్దతిలో విద్యా బోధన అందించాలని, పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల అమలు చేస్తున్న బోధన పద్ధతులను పరిశీలించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. అభ్యసన పద్ధతులను మెరుగు పరిచేందుకు పెద్దపల్లి జిల్లా లోని ఉన్నత పాఠశాల లో నవంబర్ 12 నుంచి డిసెంబర్ 12 వరకు మొదటి విడుత లో 30పాఠశాల లను తనిఖీ చేయడానికి నిర్ణంచడం జరిగిందని, దానిలో భాగం గా ఇప్పటి వరకు 12 ఉన్నత పాఠశాలలో అకాడమిక్ ప్యానల్ బృందలు తాము పరిశీలించిన పాఠశాల లో ఉపాధ్యాయ భోదనా తీరు ఆ పాఠశాలలో నిర్వహిస్తున్నా విద్య అభివృద్ధి కార్యక్రమలు విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యం ఎలావుందీ వంటి వివరాలను అందించారు.మన బృందం పర్యటించిన తర్వాత పాఠశాలలో అభ్యాసనా ఫలితాలు ఎలా అభివృద్ధి జరుగుతున్నాయి అనే వాటిపై తిరిగీ ఒక నెల తరువాత పరిశీలించండని కలెక్టర్ సూచించారు .నిరంతరం ప్రతీ పాతశాల ను మానిటరింగ్ చేయాలని,ఎప్పటికి అప్పుడు నివేదిక ఇవ్వాలని , అలాగే హెడమాస్టర్ లతో కూడా సమీక్షా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారుఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, మండల విద్యాధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలి
- రాజకీయ పార్టీ కార్యకర్తలు ఓటర్లను ప్రభావితం చేయకుండా చూసుకోవాలీ
- ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పనిచేయాలి జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/నవంబర్ 27/అక్షరం న్యూస్: జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ 22 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,06 స్టాటిక్ సర్వేలయన్స్ బృందాలు,06 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను,04 అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎఫ్ఎస్టి (ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్),ఎస్-ఎస్టి (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్),చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బందికి కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. ??తనిఖీ సమయంలో ఆపబడిన ప్రతి వాహనాన్ని సమయం,వాహనం నంబర్,ప్రయాణ ఉద్దేశం మరియు తీసుకున్న చర్యతో సహా రిజిస్టర్‌లో సరిగ్గా నమోదు చేయాలని అన్నారు.?ఏదైనా నగదు,మద్యం,బహుమతులు,బంగారం లేదా అనుమానాస్పద వస్తువులు దొరికితే వాటికి కాపలాగా ఉండి ఇన్‌చార్జ్ బృందానికి సహాయం చేస్తూ వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఎస్కార్ట్ చేసి,ఎటువంటి ఆలస్యం లేకుండా ఎస్‌హెచ్ఓ/సిఐ/డిఎస్‌పికి తెలియజేయాలని తెలిపారు.?తనిఖీ మరియు స్వాధీనం చేసే సమయంలో మొబైల్ వీడియో రికార్డింగ్ ఉండేలా చూసుకోవాలన్నారు.తద్వారా పారదర్శకతను నిర్ధారించి,ఆరోపణలను నివారించవచ్చని తెలియజేశారు.ఎలాంటి రాజకీయ పార్టీ కార్యకర్తలు ఓటర్లను ప్రభావితం చేయకుండా చూసుకోవాలన్నారు. అలా కనిపిస్తే ఇన్‌చార్జ్ సూచనల మేరకు ఎన్నికల నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.??వాహనాల తనిఖీ సమయంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.?అన్ని విభాగాల అధికారులతో సమన్వయం పాటిస్తూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ అధికారులు, సిబ్బంది భాద్యతగా విధులు నిర్వర్తించాలని కోరారు.

## మానేరు వాగులో చెక్ డ్యాం పేల్చడం వల్లనే ధ్వంసం అయింది



జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు.

కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 27/అక్షరం న్యూస్: మండలంలోని తనుగుల ,శంభునిపల్లి గ్రామాల దగ్గరలో ఉన్నటువంటి చెక్ డ్యాం ధ్వంసం కావడానికి ఇసుక మాఫియా చేస్తున్నవారు పేల్చడం వల్లనే ధ్వంసం అయ్యిందని జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు. గురువారం రోజున తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని రైతులకు నష్టం జరిగేలా ఇసుక మాఫియా దుండగులు చెక్ డ్యామ్ ను ధ్వంసం చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం మానేసి శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. చెక్ డ్యాం ధ్వంసం చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో డి ఈ ఏఈ ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు వారిపై ఎఫ్ ఐ ఆర్ ఎందుకు నమోదు చేయలేదని వారు ప్రశ్నించారు. రైతులకు జరిగిన అన్యాయం పైన బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటుందని తక్షణమే చెక్ డ్యాం కూల్చి వేసిన వారిపై చర్యలు తీసుకొని రైతులకు ఇబ్బంది కలగకుండా చెక్ డ్యామ్ ను మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట సింగర్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజకుమార్, మాజీ కౌన్సిలర్స్, వార్డు అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట దేవస్థానం ఆవరణం చుట్టుపక్కల ఉన్న వైన్ షాపులను తొలగించాలి

- ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 27/అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర దేవస్థానం ఆవరణంలో ఉన్నటువంటి వైన్ షాపులను తొలగించి, నూతనంగా ఏర్పాటు చేయబోయే వైన్ షాపులను నిబంధనలకు అనుగుణంగా ఆలయ ప్రాంగణానికి దూరంలో ఏర్పాటు చేయాలని అబ్కారి సుపరిడెంటెడ్ ఆఫ్ పోలీస్ అధికారికి వినతిపత్రాన్ని చైర్మన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రామారావు మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి అతి సమీపంలో వైన్ షాపులను ఏర్పాటు చేయడం వలన ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందికరంగా ఉందని వెంటనే నూతనంగా ఏర్పాటు చేయబోయే వైన్ షాప్ లను ఆలయ ప్రాంగణానికి దూరంగా ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609